స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

10/849

సంపుటి 16 సంచిక 218 * హైద్రాబాదు 20—8—1963 మంగళవారం 4 పేజీలు 7 నయాపైసలు

ఇండోనీషియా విమానదళ ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఇండోనీషియా మంత్రి, ఇండోనీషియా విమానదళ అధిపతి ఎయిర్ వైస్‌మార్షల్ ఒమర్ దాని నాయకత్వంలో 8 మంది సభ్యుల ఇండోనీషియా విమానదళ ప్రతినిధివర్గం భారతవిమాన దళ అధిపతి ఎయిర్ మార్షల్ ఎ. ఎమ్. ఇంజనీర్ ఆహ్వానంపై భారత దేశంలో నాల్గు రోజుల సుహృద్భావ పర్యటనకుగాను రేపు వస్తున్నది. ఈ బృందంలోని మిగతావారు శ్రీమతి ఒమర్ దాని, కర్నల్ ఎ. అండోకో, కర్నల్ మహ్మద్ అప్రాహ, లెఫ్టినెంట్ కర్నల్ ఇసూమ్ సుకోజో, లెఫ్టినెంట్ కర్నల్ సుజిట్నో సుకిర్నో, మేజర్ ఫర్మాన్, మేజర్ కచారిస్మో.

10 నయాపైసల కొత్త సర్వీసు తపాల బిళ్ళ

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ప్రభుత్వ కార్యాలయాలు వుపయోగించే కొత్త 10 నయాపైసల తపాల బిళ్ళను 1963 ఆగస్టు 20 నుంచీ జారీ చేస్తున్నారు. కొత్త బుక్‌పోస్టు రేటు కనుగుణంగా పోస్టేజి ముందుగానే అంటించడానికి వీలుగా యీ తపాలబిళ్ళ జారీ చేయబడింది.

మొదట్లో యీ తపాలాబిళ్ళలు యీక్రిందిపోట్లగల సెక్రటరీకార్యాలయాలకు మాత్రం సప్లయి చేస్తారు: అలహాబాదు, అహమ్మదాబాదు, బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, కటక్, హైదరాబాదు, జైపూరు, కాన్‌పూరు, కర్నూలు, లక్నో, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీ, పాట్నా, షిల్లాంగ్, సిమ్లా, త్రివేంద్రం.

కృపలానీ అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభం

ప్రభుత్వ విధానాలు అన్నింటా విఫలమైనాయని విమర్శ



విశాఖపట్టణం పోలీస్‌పరేడ్ గ్రౌండ్స్‌లో ఈనెల 15 న జరిగిన భారత నౌకా మరియు పోలీస్ సిబ్బంది పరేడ్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ ఎస్. ఎమ్. శ్రీనగేశ్ పరిశీలించారు.

కాంగ్రెసు సభ్యులచే ప్రభుత్వ విధానాల సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు నెహ్రూ ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంమీద లోకసభలో నేడు మూడు రోజుల చర్చ ప్రారంభమైంది.

ప్రధాని నెహ్రూనాయకత్వంలో సరిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దేశీయ విదేశీయ విధానాలు విఫలమైనాయని దేశప్రజలు క్రమంగా ఆర్థికమాంద్యంలోకి నెట్టబడి చైనా దురాక్రమణవల్ల సర్వడిన ప్రమాదం దృష్ట్యా నైతికంగా బలహీనమవుతున్నారని ఆచార్య కృపలానీ నేడు లోకసభలో విమర్శించారు.

లోకసభలోని కమ్యూనిస్టేతరప్రతిపక్షాల తరఫున నెహ్రూ మంత్రివర్గముపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కృపలానీ పై విధంగా ఆరోపించారు.

కృపలానీ గంటసేపు ప్రభుత్వ విధానాల విమర్శిస్తూ మాట్లాడిన తరువాత చివరలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి వీలుగా దేశములో జనరల్ ఎన్నికల జరుపాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రాజీనామాఇస్తే ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పరచాలనే ప్రసక్తే లేదని జనరల్ ఎన్నికల జరిపిన మెజారిటీ వచ్చినవారు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరచవచ్చని అన్నారు. ఏ పార్టీ తగినంత బలంతో గెలువకపోతే మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరచవచ్చని అన్నారు వీరు.

ఒక్క ఇంగ్లాండు యునైటెడ్ స్టేట్సులలో పెద్ద పార్టీలు ఉన్నాయి మిగతా అన్ని దేశాలందు మిశ్రమ మంత్రివర్గాల ఏర్పరచడం రివాజేను. ఇక్కడ ఆ విధంగానే చేయవచ్చును.

మన పంచవర్ష ప్రణాళికలు చాలా లోపభూయిష్టంగా రచింపబడి లోపభూయిష్టంగా అమలుపరచబడుతున్నాయని గూడా శ్రీ కృపలానీ అన్నారు. ఆచార్యకృపలానీ ప్రసంగంలోని విమర్శనాంశాలపధానినెహ్రూ నేడు నోట్ చేసుకున్నారు. ప్రధాని బుధవారంనాడు అవిశ్వాస తీర్మానంపై చర్చకు సమాధానమిస్తారు.

అమ్రోహా ఉపఎన్నికలో గెల్చి లోకసభలో ప్రవేశించిన పిదప కృపలానీ చేసిన నేటి తొలి ప్రసంగములో తాము ఈ తీర్మానాన్ని బలపరచిన 73 మంది సభ్యుల పక్షాననే కాక కాంగ్రెసుకన్నా అధికంగా లభించినట్లు బలంతో మాట్లాడుతున్నామన్నారు. గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు 45.27 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని ప్రతిపక్షాలకు 54.76 శాతం ఓట్లువచ్చాయని ఈ తీర్మానాన్ని బలపరుస్తున్న వారిలో కమ్యూనిస్టులు లేకున్నా వారికి గూడా ఈ పరిభుత్వంపై విశ్వాసం లేదని కృపలానీ అన్నారు.

ఇంద్రజిత్‌గుప్త (కమ్యూ):-మాకు మీలోగూడా విశ్వాసం లేదు.

కృపలానీ:- ఈ తీర్మానంలో ప్రతిపాదింపబడిన అంశంలేదు, నా పైవిశ్వాసం ఉన్నా లేకపోయినా ఒకటే; నేను పరిపాలకుణ్ని కాదుగదా?

సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటుపద్ధతిన ఎన్నికలు జరిగిన కాంగ్రెసుకన్నా అత్యధిక సంఖ్యలో ప్రతిపక్షాలవారు గెల్చేవారని ప్రస్తుత ఓటింగ్ పద్ధతి కొద్ది సంఖ్యలో ఓట్లు వచ్చిన పార్టీని సభలో మెజారిటీ పార్టీగా చేస్తుందని ఆచార్య కృపలానీ తెలిపారు.

ప్రజలకు మంచి ప్రభుత్వం కావాలని అందుకుగాను పరిపాలనా వ్యవస్థలోను రాజకీయ పార్టీలలోను నిజాయతీ సమర్థత కష్టించి పనిచేసే తత్వం పెరగాలని అధికారంలో ఉన్న వారు తాము ప్రజాసేవకులముగా భావించి పనిచేయాలని కృపలానీ కోరారు.

నేటి ప్రభుత్వం తన విధానాలలో ఉన్న విధాల విఫలమైందన్నారు. ఎన్ని ప్రణాళికల అమలు పరచినా ప్రజల పరిస్థితి మెరుగుకావడంలేదని ఇంకా హీనమవుతున్నదని కాంగ్రెసు మాజీ అధ్యక్షులు ధేబరు ప్రధాని నెహ్రూ సహితం ఈ అంశాన్ని అంగీకరించారని చెప్పారు. వీరు అవినీతి అనేది ప్రభుత్వములోని కింది స్థాయిలోమాత్రమే కాక మంత్రులు లాంటి ఉన్నత అధికార వర్గాలలోను కాన్పిస్తున్నదని విమర్శించారు.

కృపలానీ తర్వాత ఈ చర్చలో పాల్గొన్న కమ్యూనిస్టు గ్రూపు ప్రతినిధి ప్రొఫెసరు హీరేన్ ముఖర్జీ తమ ప్రసంగంలో కమ్యూనిస్టు పార్టీ కోరేదల్లా ప్రస్తుత కేంద్ర మంత్రి మండలిలోని అభివృద్ధి నిరోధకులు పోవాలని అందుముఖ్యంగా ఆర్థిక ఆహార శాఖ మంత్రులు వైదొలగాలని కోరారు. ముఖర్జీ ప్రభుత్వ ఆలీన విధానాన్ని సమర్థించారు. వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని సమష్టి విమాన దళ వివ్యాసాలను విమర్శించారు.

ఆచార్య కృపలానీ నేఫాలోభారత సైనిక పరాజయాల ప్రస్తావిస్తూ ఈ పరాజయాల విచారణకై వేయబడిన కమిటీ నివేదికను వెల్లడిచేయాలని కోరారు. అత్యవసర పరిస్థితిని ప్రకటించడాన్నిగూడా ఆచార్యకృపలానీ విమర్శించారు. చైనాతో సంప్రదింపులకై వేచిఉండవలసిన అవసరంలేదని చైనా ఖాళీచేసిన భూభాగాల మన సైన్యాలు ఆక్రమించాలని చైనాతో రౌత్యసంబంధాల తెగతెంపులు చేసుకోవాలన్నారు. భారతదేశం ఎక్కడి నుండి వీలవుతే ఆ దేశం నుండి సైనిక సహాయాన్ని దేశసరిహద్దుల రక్షణకై స్వీకరించాలన్నారు.

రాజస్థాన్ మంత్రివర్గంపై అయిదు అవిశ్వాస తీర్మానాలు

జైపూరు, ఆగస్టు 19

రాజస్థాన్ శాసన సభలో అయిదు కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాలను చర్చకు పెట్టడానికి స్పీకరు అనుమతించారు.

కేంద్ర ప్రభుత్వ శిస్తుల వసూళ్లు

1963 జూన్ మాసం వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కేంద్ర ప్రభుత్వం పన్నులు విధించి, వసూళ్లు జరిపే పద్దుల మూలముగా 1963-64 ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడునెలలలోనూరు. 297.75 కోట్లు వరకు ప్రభుత్వానికి ఆదాయం లభించింది. ఇందులో రు. 105.86 కోట్లు 1963 జూన్ మాసంలో వసూలయింది.

1962-63 ఆర్థిక సంవత్సరములో మొదటి మూడు నెలలలో ఇలావసూలయిన మొత్తం రూ. 280.21కోట్లు. ఇందులో 1962 జూన్ మాసములో రూ. 86.44 కోట్లు వసూలయింది.

అస్సాం రాష్ట్రంలో వరదల వల్ల కలిగిన నష్టాలు

11 మంది మనుష్యులు, 217 పశువుల మరణం

షిల్లాంగ్, ఆగస్టు 19

అస్సాం రాష్ట్రంలో ఇటీవలవచ్చిన వరదలవల్ల 11 మంది మనుష్యులు, 217 పశువులు దుర్మరణం పాలయినవనీ అస్సాం రెవెన్యూమంత్రి సిద్ధినాథ్ శర్మ నేడు అస్సాం శాసనసభలో తెలిపారు.

చనిపోయిన 11మందిలో ఆరుగురు నవగాంగ్ ముగ్గురు, శివ్‌సాగర్ ఇద్దరు, శిబ్‌సాగర్ ప్రాంతానికి చెందినవారు. ఐదులక్షలకు పైగా జనాభాగల 1898 చదరపుమైళ్ళ భూభాగం వరదలకు లోనయింది.

వరదలుమరియు వరదలవల్లకోతకు గురిఅయిన ప్రదేశాలలోని పరిస్థితిని అస్సాం రాష్ట్ర శాసనసభలో వివరిస్తూ వీనివల్ల 3665 ప్రయివేటు భవనాలకు, 26 ప్రభుత్వ భవనాలకు నష్టం కలిగిందని 180270 ఎకరాలలో పంటచేలు చెడిపోయినవని ఈ మంత్రి. ఈ వరదలవల్ల నష్టపోయిన వారి పునరావాసానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నదని రు. 145500 విరాళాల రూపంలోను రు. 170 వేలు విత్తనాల కొనుగోలుకు ఋణాలుగాను ఇవ్వబడినవని 23871 కుటుంబాలకు వరదలవల్ల భూములులేకుండా అయినదని శ్రీ శర్మ చెప్పారు.

ఈ వరదలేకాక కాచార్‌లోని నారెట్టవరగల జోహారిలో బ్రహ్మపుత్రానది వరదలవల్ల చాలా భూమి కోసుకోబోయింది.

పార్లమెంటు ఎదుట 200 మంది ప్రదర్శన

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ధరల పెరుగుదల. నిర్బంధ పొదుపు పథకం వట్ల నిరసన సూచకంగా నేటి ఉదయం పార్లమెంటు భవనం అవతల రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీకి చెందిన దాదాపు 200 మంది ప్రదర్శన చేశారు.

అంతకు పూర్వం ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ పార్లమెంటు వీధిగుండా ఈ ప్రదర్శకులు ఊరేగింపు తీశారు.

తమ నిరసనను తెలియచేస్తూ వీరు పార్లమెంటు సభ్యులకు ఒక మెమొరాండం సమర్పించారు.

పాకిస్తాన్ స్పీకర్ తాజిముద్దీన్ మృతి

ఢాకా, ఆగస్టు 19

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ స్పీకర్ మౌల్వీ తాజిముద్దీన్ ఖాన్-టంగీల్ గ్రామం సైనిక అనువత్రిలో ఈ వేళ చనిపోయాడు. ఆయన వయస్సు 78. బ్రాంకోన్యుమోనియా, హృద్రోగాలతో ఆగస్టు 10న ఆయన అనువత్రిలో చేర్చబడ్డాడు మౌల్వీ తాజిముద్దీన్ ఖాన్ కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో పట్టభద్రుడయ్యాడు. అవిభక్త బెంగాల్ రాష్ట్ర శాసనసభలో సభ్యుడుగా కూడా ఉన్నాడు.

సింగరేణి గనుల్లో 75 మంది స్వర్ణకారులకు ఉపాధి

కొత్తగూడెం, ఆగస్టు 19

స్థానికంగా నిరుపాధికులైన స్వర్ణకారులు 75 మందికి సింగరేణి బొగ్గుగనుల్లో ఫిల్లర్లుగాను, రోజువారీ కూలీలుగాను ఉద్యోగాలు కల్పించబడ్డాయి. అసలు 120 మంది స్వర్ణకారులు ఉద్యోగాలకై దరఖాస్తులు పెట్టుకున్నారట.

కంపెనీలనుండి విరాళాల సేకరణ

రాజకీయ పక్షాలు మానాలని రాజ్యసభలో సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కంపెనీలనుండి రాజకీయ పక్షాలు విరాళాలు తీసుకునే విధానానికి స్వస్తి చెప్పాలని నేడు రాజ్యసభలో విలియన్ బోస్ కమిషన్ నివేదిక పై చర్చ జరిగినప్పుడు ఎ. డి. మణి (ఇం) లికానాథ్ మిశ్రా (స్వ) కోరారు.

ఈ విధంగా విరాళాలు తీసుకొనడము మానడమే అవినీతి నిర్మూలకు నాంది కాగలదన్నారు వీరు. వక్రపద్ధతుల అనుసరించే వాణిజ్య పారిశ్రామిక వేత్తల పై కఠిన చర్య తీసుకోవాలని అన్ని పార్టీల వారు కోరారు.

గోవాలో మద్యనిషేధం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

సమీప భవిష్యత్తులో ప్రభుత్వము గోవాలో మద్యనిషేధాన్ని అమలు పరచ దలవడంలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

ఇరవై ఆయుధ కర్మాగారాల్లో సామగ్రి ఉత్పత్తి

1961-62 నాటికన్న రెట్టింపును మించి ఆయుధోత్పత్తి ఈయేడుసాగుతున్నదని తెలివిడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ప్రతిపదిక ప్రాధాన్యంగల ఆయుధాలను మందుగుండు సామగ్రిని తయారుచేసేందుకు పథకం తయారైందనీ ఈ రక్షణ పథకం తొలిదశలో 6 కొత్త ఆయుధ కర్మాగారాలు ఏర్పాటవుతున్నాయనీ లోకసభలో రక్షణమంత్రి శ్రీచ్యవన్ వెల్లడించారు.

1963-64లో ఈ మొత్తం ఆయుధ కర్మాగారాలందు తయారయ్యే సామగ్రి విలువ 100 కోట్లు ఉంటుందని 1961-62నాటి ఉత్పత్తికన్నా ఇది రెట్టింపునకు మించిందనీ ఆయన వివరించారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్తరఘురామయ్య దేశంలో 20 ఆయుధ కర్మాగారాలు ఇప్పుడురక్షణసామగ్రి తయారీలో నిమగ్నమై ఉన్నాయన్నారు. ఆయుధసామగ్రి విడిభాగాల తయ్యారికై సివిల్ రంగాలలోని 12 సంస్థలకు 15 కంట్రాక్టులు 1963 అంతవరకూ ఇవ్వబడినట్లు కూడా ఆయనచెప్పారు.

వ్రేలుడు మందు సామగ్రుల కర్మాగారం ఏర్పాటుకై యంత్రాలదిగుబడికి తర్జుమా కైకొనబడ్డాయనీ 1964 మధ్యలో యీ యంత్రాలన్నీ కర్మాగార స్థలానికి చేరగలవనీ ఫ్యాక్టరీ నిర్మాణం సిద్ధంది కాలనీ నిర్మాణము తుదరకే పారంభమైందనీ 1964 ఆఖరుకు కర్మాగారం పూర్తి అవుతుందనీ కూడా ఆయన వెల్లడించారు.

యుగోస్లావియా ప్రభుత్వం రూపాయి చెల్లింపు పథకంపై మూడేళ్ళలో చెల్లించేషరతుమీద ఆయుధాలు సప్లయి చేయడానికి సంసిద్ధంగా ఉన్నదని కూడా డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ డి. ఆర్. చ్యవన్ వెల్లడించారు.

అస్సాం మంత్రి మండలిపై అవిశ్వాస తీర్మానం

షిల్లాంగ్, ఆగస్టు 19

అస్సాం మంత్రిమండలిపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ 11 మంది సభ్యులు ప్రతిపాదించిన తీర్మానం అస్సాంశాసన సభలో చర్చకుపెట్ట స్పీకరు అంగీకరించారు. ఈ తీర్మానాన్ని 18 మంది ప్రతిపక్షాలసభ్యులు బలపరుస్తున్నారు.

డక్కాలో ఘర్షణ

54 మంది అరెస్టు

డక్కా, ఆగస్టు 19

పోలీసులకు ప్రజలకు యిక్కడి ఫ్యాషనబుల్ మార్కెట్‌లో జరిగిన ఘర్షణ సందర్భంగా 54 గురు అరెస్టు చేయబడినారు. పోలీసులు లాఠీ చార్జి చేసిన తర్వాత జనం చెదరిపోయింది. అడిషనల్ పోలీస్‌సూపరింటెండెంట్‌తో సహా 24 మందికి జనం విసిరిన ఇటుక పెళ్లలవల్ల గాయాలు తగిలి 24 మంది ఆస్పత్రిలో చేర్చబడినారు.

ఆగస్టు 28 నాడు రంగాపురం వంతెనకు ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 19

ఆగస్టు 28 నాడు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి రంగాపురం బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేస్తారు. 40 లక్షల రూపాయల వ్యయంతో తెలంగాణా జిల్లాలన్నింటికీ, కొన్ని ఆంధ్ర ప్రాంతాలను కలుపుతూ ఈ వంతెన నిర్మితమవుతున్నది.

గోదావరి వరద మట్టం పెరుగుదల

రాజమండ్రి, ఆగస్టు 19

గోదావరి వరద మట్టం దవళేశ్వరము ఆనకట్ట వద్ద ఈ ఉదయం 10.7 అడుగులు ఉంది. అంటే గత 24 గంటలలో 8.4 అడుగులు పెరిగింది. ఇప్పుడు రైలు వంతెన వద్ద వరద మట్టం 56.5 అడుగులుంది.

వరద మట్టం 10 అడుగుల ప్రమాద సూచినిదాటినప్పటి నుండి 24గంటలూ జాగ్రత్తగా కావలా చర్యలు తీసుకోబడుతున్నాయి.

భద్రాచలం, కూనవరం, దుమ్ముగూడెముల వద్ద నది నీటి మట్టం పెరుగుతున్నట్లే వార్తలు వస్తున్నాయి.

బులెట్ దెబ్బకు జైలు వార్డరు మృతి

షిమొగ, ఆగస్టు 19

షిమొగ జిల్లా జైలు వార్డరు నేటి ఉదయం జైలు గేటులో ప్రవేశించగానే తుపాకి గుండు తగిలి మరణించాడు.

హనుమంతప్ప అను ఈ వార్డరు వయస్సు 32 ఏళ్ళు తన రోజువారీ విధులను నిర్వహించడానికిగాను హనుమంతప్ప నేటి ఉదయం జైలు గేట్లు తెరవగా రైఫిల్ గుండు ఒకటి దూసుకువచ్చి అతనికి తాకడముతో వెంటనే మరణించాడు. వార్డరు హనుమంతప్ప నిరాయుధుడుగా ఉండినాడని పోలీసులు తెలుపుతున్నారు. దర్యాప్తు జరుగుతున్నది. కానీ ఇంతవరకు ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

మంగలపాడులో రు.12వేల ఆభరణాల చోరీ

[గోలకొండ పత్రిక విలేఖరి]

నిజామాబాదు, ఆగస్టు 19

నిజామాబాద్ జిల్లాలోని మంగల్‌పాడు గ్రామంలో ఐదు రోజుల క్రితం సర్‌పంచ్ పద్మశాలి శ్రీ యం. సాయన్న అను వ్యక్తి ఇంటిలో ఒక దొంగల ముఠా చొరబడి బంగారు, వెండి, నగలు, కొంత నగదు రొక్కముతోసహా దాదాపు 12 వేల విలువగల వస్తువులు దొంగిలించినట్లు వర్తమానం అందినది. అదే రాత్రి ఇంకొక ఇంటిలో కూడ చోరీ జరిగినదని తెలిసినది. నిజామాబాద్ జిల్లాలో గత నెలలోను కూడ చాల చోట్లయందు దొంగతనాలు జరిగినవి. ఈ దొంగల ముఠాచే పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు తెల్సినది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కానీ ఇంకా ఎవరూ పటుబడనట్లు తెలుస్తున్నది.

గ్రేన్ బజారు ధర్మశాల

15వ ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున సికింద్రాబాదులోని గ్రేన్ బజారు ధర్మశాలలో ప్రతి ఏట అన్నదానం చేసినట్లు ఈ సారి కూడా అశోక్ నగర్ వెజిటబుల్ మర్చంట్ అసోసియేషన్ వారు ఎనిమిది బస్తాల బియ్యం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సోమ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యములో అన్నదానం చేసినారు.

కృష్ణ నీటిమట్టం పెరుగుదల

విజయవాడ, ఆగస్టు 19

నేటి మధ్యాహ్నంవరకు విజయవాడ వద్ద కృష్ణ నీటి మట్టం 1.6 అడుగులు పెరిగింది.

ఇక్కడ ప్రమాదసూచికకుచేరుకోవడానికి నీటిమట్టం 15 అడుగులకు రావాలి. ప్రస్తుతం 13.6 అడుగులు కృష్ణ నీటిమట్టం కలదు.

నాగవిద్రోహుల చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

నాగవిద్రోహులు 30మంది ప్రభుత్వ విశ్వాస పాత్రులగు నాగ పౌరులను నిర్బంధంలో ఉంచారని నాగ దుండగుల చర్యలఅణచడానికి తగుఏర్పాట్లు చేయబడినవని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు.

రవాణా విమానాలు సమృద్ధిగా ఉన్నవి

లోకసభలో రక్షణ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19

నేటి అవసరాలను ఆదుకోగలిగేట్లు దేశానికి రవాణావిమానాలు సేకరించబడ్డాయని నేడు లోకసభలో రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ ప్రకటించారు.

ఆవ్రో - 748 విమాను ప్రయోగాల ఫలితాలను పూర్తిగాపరిశీలించిన తర్వాత దేశంలో కారిబో విమానాల నిర్మాణాన్ని గురించి ఆలోచించబడగలదని ఆయన మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

కెనడా ప్రభుత్వం 16 కారిబో విమానాల్ని అమ్మడానికి సిద్ధంగా ఉందనీ ఇంకా అవసరమనితోస్తే అవికాక ఇతర దేశాలనుండి కూడా కొనడానికి ఆలోచిస్తామనీ ఆయన చెప్పారు. ఆవ్రో - 748 విమానాల నిర్మాణము ఆపివేయాలని తాతా కమిటీ సూచించింది గాని ఆ సూచనను ప్రభుత్వము అంగీకరించలేదన్నారు.

భారత విమానదళం నిమిత్తం రకరకాల విదేశీ విమానాల్ని సంపాదిస్తే వాటి విడి భాగాల సేకరణ ఒకసమస్య అవుతుందని ప్రభుత్వం ఆలోచించిందా లేదా అన్న ప్రశ్నను డిప్యూటీస్పీకర్ లోసిపుచ్చారు.

ఎమ్. ఆర్. మాసానీమాట్లాడుతూ దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఒకవర్గం వారే లాభపడినారని అది అధికారంలో ఉన్న రాజకీయ వాదులని వీరితో చేతులు కలిపిన ఉన్నతాధికారులు వ్యాపారస్తులు గూడా లాభపడినారని ప్రభుత్వాన్ని నిమర్శించారు.

ద్వివేది మాట్లాడుతూ ప్రభుత్వము అనుసరించే విధానాలు పెక్కు విషయాలలో విఫలమయినా యన్నారు. బంగారు కంటోలు నిబంధనల నిర్బంధ డిపాజిట్ల పథకం, అవినీతి, ఎమర్జెన్సీ అధికారాల దుర్వినియోగాన్ని గూర్చి విమర్శించారు.

ప్రభుత్వ విధానాలకు సమర్థన

నేటి చర్చలోపాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అజిత్ ప్రసాద్ జైన్, గోవిందదాస్, ఎం. తిరుమలరావు, రవీంద్రవర్మ, జాకిర్ అలీమిర్జా, శ్రీమతి సుభద్రాజోషీ ప్రభుత్వ విధానాలను కార్యక్రమాలను సమర్థించారు. ఈ అవిశ్వాస తీర్మానం నెగ్గే యెడల దేశంలో అరాజకత్వంతప్ప మరేమి మిగులదని ఇంకా కాంగ్రెస్ మరియు దాని నాయకులపై ప్రతీకార భావంతో చేయబడిన తీర్మానం మినహా మరేమి కాదని అజిత్ ప్రసాద్ జైన్ వాదించారు.

గోవిందదాస్ తమ ప్రసంగంలో అన్ని ప్రతిపక్షాలు ఏకమైనా ఒక్కరోజుగూడా ప్రభుత్వాన్ని నడుపలేవని ప్రతిపక్షాలు భిన్న కార్యక్రమాలను విధానాలను కలిగినవని అన్నారు.

దక్షిణాఫ్రికాతో వాణిజ్య సంబంధాల తెగతెంపులు

జకార్తా, ఆగస్టు 19

దక్షిణాఫ్రికాతో వాణిజ్య సంబంధాల తెగతెంపులు చేసుకోవడానికి ఇండోనీషియా నిర్ణయించింది. దక్షిణాఫ్రికా నౌకలను విమానాలను తమ భూభాగంలో దిగ నివ్వరాదని గూడా నిర్ణయాన్ని తీసుకున్నది.

భారత సైనికాధికారులకు విదేశాలలో శిక్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్సు, హాంగ్‌కాంగ్, జపాన్, మలయా, యు.కె. యునైటెడ్ స్టేట్సు, రష్యా, పశ్చిమ జర్మనీలకు 1963లో యిప్పటివరకు భారత నౌకా విమాన పదాతి దళాలనుండి 164 గురు అధికారులు శిక్షణ నిమిత్తం పంపబడినారని నేడు లోకసభలో రక్షణ ఉపమంత్రి డి.ఆర్. చ్యవన్ తెలిపారు. వివిధ మిత్రదేశాల నుండి పొందిన సైనిక సామాగ్రిని వాడుటకు శిక్షణ ఏర్పాట్లు చేయబడిన పని వీరన్నారు.

సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంట్

గ్రేడ్ I, 15 ఏరోడ్రోమ్ ఆపరేటర్లు కావలెను. నిమ్నజాతులకు 8 పదవులు, కొండ తరగతులకు 7 పదవులు రిజర్వుచేయబడినవి. వేతనం: రు.150-5-160-8-240 - ఇబి - 8-280-10-300. మరియు కేంద్ర ప్రభుత్వ రేట్ల ప్రకారం మామూలు అలవెన్సులు యివ్వబడును. విద్యాయోగ్యతలు: (1) ఇంటర్ మీడియెట్ సైన్సుపాఠ్యాన్యత అభ్యర్థులు అంగీకరించే యితర సాంకేతిక విద్యాయోగ్యతలు పై లెట్ "ఎ", "ఎ-1", "బి" లైసెన్సులు, ఇంజనీరింగ్ డిప్లొమా మొదలైనవి కలిగియుండే యెడల డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిర్ణయం పైన సడలింపబడవచ్చును. (2) నిర్ణీతమైనఆరోగ్యస్థాయికలిగియుండవలెను. ముఖ్యంగా దృష్టి ఈ స్థాయిని సర్వేను అంతటానిర్వహించగలిగియుండవలెను వయస్సు: 18-25, నిమ్నజాతులకు, కొండతరగతులకు 30 సం. వరకు, శాండిశీకులకు 45 సం. వరకు సడలించబడును.

ఎన్నికయిన అభ్యర్థులు ఇంటర్ నేషనల్ లేక మేజర్ ఏరోడ్రోమ్ మరియు అలహాబాద్, సివిల్ ఏవియేషన్ శిక్షణకేంద్రంలో అబ్-ఇన్షియోపార్టికల్ ట్రెయినింగ్ కోర్సుకు వెళ్లుటకు సిద్ధపడవలెను. శిక్షణకాలం మామూలుగా 9 మాసములుండును. అయితే 24 వెలవరకు పొడిగించబడవచ్చును. అట్టి పొడిగింపు అభ్యర్థుల ప్రాధాన్యతపై ఆధారపడియుండును. శిక్షణకాలంలో అలవెన్సులు లేకుండా నెలకు (నిర్ణయించబడిన) రు. 80/- చెల్లించబడును. భాగ్యమైన ప్రభుత్వోద్యోగులకు వేతనము లేక స్టయిపెండ్ ఏది ఎక్కువయితే అట్టిదానిని నిబంధనల ప్రకారం చెల్లించబడును. శిక్షణ ప్రారంభించుటకు పూర్వం అభ్యర్థులు శిక్షణ పూర్తయిన తరువాత కనీసం 5 సం. కాలం డిపార్టుమెంటులో పని చేయుటకు తీసుకొనుటకు రు. 2000 నమ్మకపు కాందు ప్రాని యివ్వవలెను.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రయాణపు ఖర్చులు ప్రవేశపెట్టబడును. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన తరువాత ఇండియాలో ఎక్కడయినా జరిగే నియామకముపైన పనిచేయుటకు సిద్ధపడి యుండవలెను. అర్హులైన అభ్యర్థులు సమీపమునగల ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో తమ పేరు రిజిస్టర్ చేయించి తమ దరఖాస్తును యీ ప్రకటన వారి దృష్టికి తెస్తూ 30-8-1963 వరకు అందజేయవలెను.

దరఖాస్తులో (1) పేరు (2) తండ్రి పేరు (3) కులం (4) పుట్టిన తేది (5) రాష్ట్రంతో పట్టణం, ఇల్లు (6) విద్యాయోగ్యతలు, సాంకేతిక మరియు ఇతర విద్యాయోగ్యతలు (7) అనుభవం మొదలగునవి పేర్కొనవలెను. మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ మరియు ఇంటర్ మీడియట్ సర్టిఫికెట్ల రూపిదరచిన కాపీలు జతపరుచవలెను.

ఇంటర్వ్యూ ఎరోడ్రోమ్స్ కంట్రోలర్లచే ఢిల్లీ ప్రాంతానికి ఢిల్లీలో బొంబాయిప్రాంతానికి బొంబాయిలో నాగపూర్, కలకత్తా ప్రాంతానికి కలకత్తాలో, గౌహతి మరియు మద్రాసు ప్రాంతానికి, మద్రాసులో నిర్వహించబడును.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల ద్వారా పంపిన దరఖాస్తులు మాత్రమే పరిశీలించబడును. సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ జనరల్ కార్యాలయమునకు లేక ఏరోడ్రోమ్స్ కంట్రోలర్లకు నేరుగా పంపే దరఖాస్తులు పరిశీలించబడవు.

DAXVII 317/63.

సాలార్‌జంగ్ ఎస్టేట్ రిసీవర్ - కమ్-కమీషనరీ ఉత్తరువు ప్రకారం

వేలం అమ్మకం

కీ॥శే॥ నవాబ్ సాలార్‌జంగ్ బహదూర్ సేకరించిన వస్తువుల

లేట్ నవాబ్, దివాన్ దేవిడి, సిటిప్యాలెస్ నందు

22-8-1963

ఉ॥ 10-30 కు వేలం

కొద్దిగా వున్న అసలైన ముత్యములు, రతిపాత్రలు ఇతర వస్తువులు దంతపు పిడులు మరియు టెడ్‌తో గల శాకులు, అలమరాలు, కొయ్య ఫర్నిచర్, ఐరన్ సేఫ్స్, స్టీల్ అలమరాలు, రేడియోలు, కొద్ది ఆయుధములు గలవు.

రేపు ఉదయం 10 నుండి సా॥ 5-0 గం॥ వరకు తనిఖి.

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్: ఫోన్: 44111.

శోభకృత్ సం॥ భాద్రపద శుద్ధ పాడ్యమి
ప 1-8 మఖ ఉ 9-35
సా వ 5-58 మొ: 7-39 వరకు
(శాలివాహన శకము: 29-5-1885)
20-8-1963 మంగళవారము

"మానవతిపతి సత్తమ యీ జ్ఞానము బ్రహ్మాది దివిజ సంయమిమత మె వ్వానికి మోక్షంబు నకుం, దాన తెరువు తెరుపు లొండ్లు దలఁపం గలవే".

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 ఆగస్టు 1963

మంగళవారము

అర్ధ రహితమైన అవిశ్వాస తీర్మానము

—(o)—

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలన్నియును కలిసి కేంద్ర ప్రభుత్వముమీద అవిశ్వాస తీర్మానమును ప్రతిపాదించినవి; స్వతంత్ర పార్టీ, జనసంఘం, ప్రజా సోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీ తదితర చిల్లర మల్లర ప్రతిపక్షాలన్నియును ఒక చోటుకుచేరి యీ "ఘన" కార్యాన్ని చేయడానికి సమకట్టినవి. స్వతంత్ర పార్టీ, జనసంఘం, ప్రజాసోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీ తదితర ప్రతిపక్షాలకు యీ "ఘన" కార్య నిర్వహణలో సారథ్యము వహించుచున్నది ఆచార్య కృపలానీగారు; వీరికి ఒక రాజకీయ పక్షమున్నది లేదు; ఒక సిద్ధాంతము, ఒక కార్యక్రమము అన్నవిలేవు. ఏ రంగుని కావలసినచో ఆ రంగును ఆచార్య కృపలానీగారు చాల్చగలరు; యే సమయానికి యే వేషము అవసరమయినచో ఆ వేషమును ఆచార్యులవారు వేసుకోగలరు. అందుచేతనే నలుగురు నాలుగు వైపుల గుంజుకొనెడి యీ ప్రతిపక్షాల తాత్కాలిక కూటమికి నాయకత్వము వహించగల అదృష్టము, గౌరవము ఆచార్య కృపలానీగారికి దక్కినది; యే యెండకు ఆ గొడుగును పట్టగలిగిన అవకాశవాద మనస్తత్వము కలిగిన ఆచార్యులవారికి యిప్పుడిప్పుడే అందువలన ప్రయోజనాలు కలుగుచున్నవని, అదృష్టము కలిసి వచ్చుచున్నదని చెప్పవచ్చును. స్వతంత్ర పార్టీ, జనసంఘము, ప్రజా సోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీ తదితర ప్రతిపక్షాలకు యీ "ఘన" కార్య నిర్వహణలో సారథ్యము వహించుచున్నది ఆచార్య కృపలానీగారు; వీరికి ఒక రాజకీయ పక్షమున్నది లేదు; ఒక సిద్ధాంతము, ఒక కార్యక్రమము అన్నవిలేవు. ఏ రంగుని కావలసినచో ఆ రంగును ఆచార్య కృపలానీగారు చాల్చగలరు; యే సమయానికి యే వేషము అవసరమయినచో ఆ వేషమును ఆచార్యులవారు వేసుకోగలరు. అందుచేతనే నలుగురు నాలుగు వైపుల గుంజుకొనెడి యీ ప్రతిపక్షాల తాత్కాలిక కూటమికి నాయకత్వము వహించగల అదృష్టము, గౌరవము ఆచార్య కృపలానీగారికి దక్కినది; యే యెండకు ఆ గొడుగును పట్టగలిగిన అవకాశవాద మనస్తత్వము కలిగిన ఆచార్యులవారికి యిప్పుడిప్పుడే అందువలన ప్రయోజనాలు కలుగుచున్నవని, అదృష్టము కలిసి వచ్చుచున్నదని చెప్పవచ్చును. స్వతంత్ర పార్టీ, జనసంఘము, ప్రజా సోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీ తదితర ప్రతిపక్షాలకు రెండు మూడు రోజుల కొరకు పెద్దలుగా వ్యవహరించుచు ఆచార్య కృపలానీగారు అవిశ్వాస తీర్మానమును ప్రతిపాదించినారు.

ప్రతిపక్షాలకు ప్రజాస్వామిక వ్యవస్థ యందున్న హక్కులను యెవరును కాదనడములేదు; ప్రతిపక్షాలకు విశ్వాసము లేకపోయినచో అవిశ్వాసమును ప్రకటించవలసినదే. అయితే ప్రతిపక్షాలకు ప్రభుత్వమునందు అవిశ్వాసము యెందుకు కలిగినది? అవిశ్వాస తీర్మానానికి కారణాలేమిటి? యీ ప్రశ్నలకు ప్రజలు అడుగకతప్పదు. ఆచార్య కృపలానీగారు కేంద్ర ప్రభుత్వముమీద ప్రతిపాదించిన రెండు వాక్యాల అవిశ్వాస తీర్మానము చాల అస్పష్టముగా నున్నది; గౌరవనీయమైన ప్రతిపక్షాలవారికి మనస్తాపము కలిగించిన విషయాలేమిటో, అవిశ్వాసము కలుగడానికి కారకమైన పరిస్థితులేమిటో, ప్రభుత్వము చేసిన "తప్పిదము" లెట్టివో ఆచార్యులవారు ప్రతిపక్షాల కూటమి వైపున ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానములో పేర్కొనలేదు. తమ హృదయాలను బాధను కలిగించిన సంగతి-సందర్భాలు యేమిటో ప్రతిపక్షాలవారు యేకరువుపెట్టుచున్నచో ప్రజలు యే విధముగా తెలుసుకొనగలరు? చెప్పడానికి కారణాలు యేమైనా ఉన్నచో ప్రతిపక్షాలు తప్పకుండా అవిశ్వాస తీర్మానములో వాటినిఉదాహరించెడివి. కాని నిజానికి కారణాలు యేమీ లేవు. కేవలము గందరగోళమును సృష్టించడానికి, గాలి దుమారమును లేవదీయడానికి బాధ్యతారహితముగ, ప్రతిపక్షాల కూటమి యీఅవిశ్వాస తీర్మానప్రతిపాదన ప్రయత్నానికి కాలు దువ్వుచున్నది.

అందరికిని ఆమోదయోగ్యమైన పద్ధతిలో అవిశ్వాస తీర్మానమును రూపొందించడానికి ప్రతిపక్షాలుపడ్డ అవస్థను గమనించినచో నిజానికి వారి పరిస్థితిపట్ల జాలిగలుగక మానదు. స్వతంత్ర పార్టీకి నచ్చిన విషయము జనసంఘానికి నచ్చదు; జనసంఘము కార్యక్రమాలు ప్రజా సోషలిస్టులకు పడిరావు; ప్రజా సోషలిస్టులకు, సోషలిస్టులకు ఉత్తర దక్షిణాలకున్నంత మైత్రి! అసలు సోషలిస్టు సిద్ధాంతాలను కంత శోషగ వల్లించెడి వారికి, స్వతంత్ర, జనసంఘంవంటి ఇష్టాకుల కాలపు రాజకీయ పక్షాలకు పొత్తు యే విధముగా కుదురగలదో యెవరికీ అంతుపట్టదు. ఈ ప్రతిపక్షాలకు సిద్ధాంతాలలో గాని, కార్యక్రమాలలోగాని కనీసము వైఖరిలోగాని సామ్యమన్నదిలేదు; వీరందరు కలిసి దేశ శ్రేయస్సు కొరకు ఒక ఉమ్మడి కార్యక్రమాన్ని అయినా రూపొందించుకొనలేకపోయినారు. మనకు స్వాతంత్ర్యము లభించి పదహారు సంవత్సరాలు గడచినవి. యీ పదహారు సంవత్సరాల కాలములో పార్లమెంటరీ వ్యవస్థలో ప్రతిపక్షాలకు దొరుకవలసినంత దానికంటె యెక్కువ ప్రాధాన్యత లభించినది; అయినప్పటికిని ఒక్క ప్రతిపక్ష రాజకీయ పార్టీ అయినా నిజమైన పటిష్ఠమైన రాజకీయ పక్షముగా రూపొందలేకపోయినది. పదహారు సంవత్సరాల పార్లమెంటరీ వ్యవస్థలో మూడు సాధారణ యెన్నికలు ముగిసినప్పటికిని యే ఒక ప్రతిపక్షము గూడా అవిశ్వాస తీర్మానమును ఒకే చేతితో ప్రతిపాదించగలిగిన సంఖ్యా బలాన్ని సంపాదించలేకపోయినది. ఇన్ని సంవత్సరాలయినా యీ ప్రతిపక్షాలు తమలో తాము దేశ శ్రేయస్సు కొరకు ఐక్యతను సాధించకొనలేకపోయినవి. ఈ విషయాలన్నీ మనదేశపు ప్రతిపక్ష పార్టీల సత్యస్వరూపాన్ని, ఘోరమైన బలహీనతలను బట్టబయలు చేయుచున్నవి. చివరకు యిన్ని సంవత్సరాల పడక కుర్చీ రాజకీయ జీవితములో కునికి పాట్లు పడి నిస్పృహను, అసంతృప్తిని, నిరీహను, నిర్లిప్తతను పెంపొందించుకొనిన ప్రతిపక్షాలు యీనాడు సుస్థిరమైన ప్రభుత్వము నీద దుమ్మెత్తి పోయడానికి సిద్ధమైనవి. ఈ అవిశ్వాస తీర్మాన ఆర్భాటము ప్రతిపక్షాల అప్రతిష్ఠను మరింత యెక్కువ చేయగలదనుటలో యెంత మాత్రమును సందేహములేదు.

దసరా, దీపావళి పండుగల నిర్ణయ గోష్ఠి

అధికమాసం గురించి జ్యోతిషికుల సభ

హైద్రాబాద్, ఆగస్టు 19

పీలుఖానాలోఉన్న వైశ్యభవనమందు ఆగస్టు 9వ తేదీనాడునిర్వత్సభ జరిగినది. ఈ సభకు పంచాంగ కర్తలు, పలువురు పండితులు హాజరయినారు. ఇట్టిసభకు అధ్యక్షులుగా శ్రీ పండిత భీష్మదేవ్ శాస్త్రిని ఏకగ్రీవంగాసభ్యులు నిర్ణయించ కార్యక్రమము ప్రారంభమైనది.

అధ్యక్షులు తమ ఉపన్యాసములో యీ శోభకృతు సవత్సరములో పంచాంగ కర్తలు పంచాంగములలో భిన్నభిన్నముగా వ్రాసియున్నందున ఏపంచాంగము శాస్త్రీయమగుపంచాంగమో తెల్సుకొనుటకు ఈ సభ సమావేశ పరచనయినది అని నుడివిరి.

శ్రీ భీష్మదేవు గారికి కడుతొందర పని వున్నదనీ తాము వుండలేమని చెప్పివెళ్ళిపోతుండగా వారి స్థానే మరి ఒకరిని నియమించుమని సభికులు కోరగా అంత శ్రీ ఖండవల్లి నరసింహ శాస్త్రిగార్ని కోరగా వారందుకంగీకరించి సభాకార్యక్రమమునిర్వహించిరి. ఈ దిగువ చర్చలు జరుపబడెను.

శ్రీ శుకవల్లభశాస్త్రి సిద్ధాంతి తమ ఉపన్యాసమందు దృగ్గణితము శాస్త్ర సమ్మతముకాదు అని పేర్కొన్నారు.

శ్రీ పండిత రాజారాంశాస్త్రి ధర్మశాస్త్రమునను సరించి దీపావళి తులా సంక్రమణమునకు సరిపోవునుగాన అధిక అశ్వయుజమే ఆచరణీయమని చెప్పిరి.

శ్రీ బిజుమళ్ళ మాధవశర్మసిద్ధాంతి తమ ఉపన్యాసములో దృగ్గణిత నిరయన, తిథ్యాదులే శాస్త్రసమ్మతస్మార్త కర్మానుష్ఠానములకు యోగ్యములనియు, అట్టి దృగ్గణిత పంచాంగమే తమచే ప్రకటించబడుచున్నదని, కావున కార్తిక మాసమే తాము నిర్ణయించితిమని సెలవిచ్చిరి.

శ్రీ పండిత ప్రద్యుమ్నాచార్య కనుల ముందర కానవచ్చునట్టి దృగ్గణితము సిద్ధాంతముగా కనుగొని ఆచరించవలె. కార్తిక మాసము అధికము, మార్గశిరము లుప్తమని వాదించిరి.

దేవులపల్లి వెంకట సుబ్రహ్మణ్య సిద్ధాంతి శ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి ప్రకటించిన పుస్తకము నిరాధారమని, శాస్త్రసమ్మతముగానిదని స్పష్టముగా ఈ సమావేశమందు నిర్ణయించవలసినదని దీనిని ప్రమాణముగాతీసుకోవలదని శ్రీ అవధానుల వీరభద్రశర్మ అధ్యక్షుల వారిని కోరగా శ్రీ శాస్త్రి అది తాము స్వయముగా ప్రకటించలేదని అందలి విషయములు పంచాంగ కర్తలయొక్క నిర్ణయములని ఆ లెక్కలు స్వంతము కాదని కేవలము ఎవరిపంచాంగంశాస్త్రీయమో తెల్పిఆచరణలో పెట్టవలెనని ధర్మబుద్ధితోనే ధర్మాభిలాషినై ప్రకటించితినని కేవలము ఒకే పక్షము పంచాంగమును ఇదమిత్థమని బలపరుచుటకు వ్రాసినది కాదని తాను ప్రకటించినతిథ్యాదులు గ్రహస్ఫుటము గ్రహములగతి పూర్వపద్ధతినను సరించిన శ్రీ మొక్కపాటి సోమసుందర సిద్ధాంతి పంచాంగములో తిథులను, దృగ్గణిత తిథులు శ్రీ బిజుమళ్ళ మాధవశర్మ పంచాంగమునుండి గైకొనబడినవిగాని ఆ లోపములకు పంచాంగ కర్తలే బాధ్యులుగాని తాను కాదు అందువల్ల ఆ పుస్తకమును రద్దు పరచవలదనికోరుటచేమానివేసితినని శ్రీ నారాయణభొట్ల రాజవర సింహశాస్త్రి, మరి లక్ష్మీనారాయణ శాస్త్రి మాట్లాడుతూ వారణాసి మహాసభలో ఆశ్వయుజమాసమధికమనియు పుష్యమాసము క్షయమనియు వ్రాసిన పంచాంగములే శ్రౌతస్మార్తకర్మానుష్ఠానయోగ్యములనియు నిశ్చయించిరి.

శ్రీ శృంగేరిశారదాపీఠముయొక్క విద్వాంసులుఆస్థానపండితులుపంచాంగ కర్తలు ఆశ్వయుజమాసమునే బలపరిచిరని తెలిసిన కారణముచే తమ అభిప్రాయము గూడా అదే అనిరి. దానికి విరుద్ధముగా ఎవరేని దృగ్గణిత సిద్ధాంతమే శాస్త్రీయమని నిరూపించి మెప్పించగల సమర్థులుఉంటే తెలుపగలరని అడిగిరి. అందులకు శ్రీ దేవులపల్లి వేంకట సుబ్రహ్మణ్య సిద్ధాంతి మరియు శ్రీ బిజుమళ్ళ మాధవశర్మ సిద్ధాంతి అందులకు సిద్ధులమనియు ఒక పండిత మరి పంచాంగకర్తల మహాసభనుపిలిచి సమావేశపరచమనికోరిరి. దానిమీద బహుజనం అంగీకరించిరి.

శ్రీ పండిత సీతావధాని, ఆయుర్వేదాచార్య శ్రీ వేదాల తిరుమల వేంకట రామానుజస్వామి తమ ఉపన్యాసమందుఉభయ సిద్ధాంతములుగల పంచాంగకర్తలు సమావేశమయి వారివారి వాద ప్రతివాదములు జరిపిన మనము విని ఏది సమంజసమో ఏపంచాంగము సకల శ్రౌత స్మార్తకర్మలకు ఆచరణీయమో ఈ సభవారు నిర్ణయించవలసి యున్నది. అందుకుగాను మనము పునఃసమావేశము ఏర్పరుచుట అత్యవసరమని సెలవిచ్చిరి.

సభాధ్యక్షులగు ఖండవల్లి నరసింహశాస్త్రి కాలాతీతమునను సరించిచెప్పుచు పునఃభాద్రపద శుద్ధమందు పండిత సిద్ధాంతి సమావేశము జరుపుట మంచిదని సెలవియ్యగా ఈ సమావేశమందు పాల్గొనిన సభ్యులు అందరూ ఏకగ్రీవముగా అంగీకరించిరి. తదుపరి ఈ తాత్కాలిక సమావేశమున కార్యదర్శిగారైన శ్రీ రాఘవశాస్త్రి కృతజ్ఞతాభినందనములతో సమావేశము ముగించబడినది. ఇక ముందు ఈ క్రిందిపేర వ్యవహరింపబడును.

"శ్రీ శోభకృద్వత్సరక్షయాధిమాస నిర్ణయ మహాసభ".

ఆహ్వాన సంఘము - పీలుఖానా, హైదరాబాదు.

ఈ శోభకృత్సంవత్సర భాద్రపద శుద్ధమందు హైద్రాబాదునగరమందు అయిదు దినములు (5) ఈ సంవత్సర క్షయాధిమాసముల నిర్ణయమునకు గాను మహాసభలు జరుపుటకు నిశ్చయించి పండితులు మరియు గణిత శాస్త్రజ్ఞులు, సిద్ధాన్తములనియు సిద్ధాన్తులను రావించదలిచిరి.

కావున దయచేసి గణిత శాస్త్రజ్ఞులు సిద్ధాంతులు, పంచాంగకర్తలు, ధర్మశాస్త్ర నిర్ణయాధికారులు, ఈ ప్రకటన పత్రికారా తమతమ అడ్రసులను ఈ క్రింది అడ్రసుకు వివరముగా వ్రాసి పంపిన ఆయా పండితులు, పంచాంగకర్తలు, ధర్మశాస్త్ర పరిశోధన నిర్ణయాధికారులకు ఆహ్వానములు పంపుటకు వీలుకలుగును. లేనిచో మాకు తెలియదే అను అవకాశము దొరుకు. దయచేసి వెంటనే తమ చిరునామాలు తెలుపప్రార్థన.

ఆహ్వానములు రానివారు ఆ సమావేశ చర్చలందు పాల్గొనుటకు వీలు లేదు.

అడ్రసు-కార్యస్థానము:

శ్రీ వేలేటి రాఘవశాస్త్రిగారు, పీలుఖానా, హైదరాబాదు - ఆంధ్రప్రదేశ్.

బొంబాయి సమ్మె పరిస్థితి విస్తరణ

టాక్సీ డ్రయివర్లు, రేవు కార్మికులు, హోటల్ కార్మికులు కూడా చేరారు

బొంబాయి, ఆగస్టు 19

బొంబాయి మున్సిపల్ వర్కర్ల వారం దినాల సమ్మెపట్ల సానుభూతిగా నేటి ఉదయం 12 వేల మంది రేవు కార్మికులు-మొదటిసిప్పువారు-సమ్మెప్రారంభించారు టాక్సీల డ్రయివర్లుకూడ సమ్మె చేస్తున్నారు. నగరంలోని ప్రముఖ హోటళ్ళలోని సిబ్బంది కూడా సమ్మె చేసేందుకు ఉద్యుక్తంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

సోషలిస్టుపార్టీ అధీనములోఉన్న మున్సిపల్ మజ్దూర్ యూనియన్ మున్సిపల్ వర్కర్లకు కరవుభృతిలో 25 శాతం హెచ్చింపును డిమాండు చేసింది. ఆ డిమాండును ప్రభుత్వము అంగీకరించనందున 30 వేల మందిసివిల్ సిబ్బంది వారం దినాలుగా సమ్మె చేస్తున్నారు.

నేడు మొత్తం 35 వేల మంది రేవు కార్మికుల్లో మొదటి షిఫ్టువారు 12 వేల మంది ఉదయం సమ్మెలో ప్రవేశించారు. మిగిలిన షిఫ్టులవారు కూడా సమ్మెలో చేరగలరని బొంబాయి రవాణా-రేవుకార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్.కుల కర్ణి ప్రకటించారు.

టాక్సీల వారు కూడా ఆదివారం అర్ధరాత్రి నుండి సమ్మె చేస్తున్నారు. హోటల్ కార్మికులు కూడా అర్ధరాత్రినుండి సమ్మెకు దిగుతున్నట్లు తెలియవస్తున్నది.

బి.ఇ.ఎస్.టి. కార్మికులు మొత్తం 21 వేల మందిలో 1200 మంది నేడు పనిలోకిరాగలిగారు. నేడు 45 బస్సులు నడుపబడ్డాయి.

లోకసభలో రభస

బొంబాయి సమ్మె పరిస్థితిని గురించి ప్రత్యేకంగా చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండు చేసినందువల్ల 25 నిమిషాల పాటు లోకసభలో ఈ ఉదయం కొంత రభస జరిగింది. చివరకు ఈవిషయంపై ప్రత్యేక చర్చ జరిపించేందుకు స్పీకర్ అనుమతిస్తూసాయంత్రంలోగా కార్మిక మంత్రి బొంబాయి సమ్మెపై సమాచారంరాబట్టి లోకసభలో ప్రకటనచేయాలని ఆదేశించారు.

బొంబాయి సమ్మె పరిస్థితిపై మొదట శ్రీ ఎస్.ఎం. బెనర్జీతదితరులు వాయిదా తీర్మానంగేగా స్పీకర్ నిరాకరించారు. పిమ్మట శ్రీ హెచ్.వి. కామత్ ప్రభుత్వ దృష్టి నాకర్షిస్తూ ప్రతిపాదనగేగా డిప్యూటీ స్పీకర్ ఆమోదించినందుకు పలువురు ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకరు నిర్ణయాన్ని సభ్యులు సవాలు చేయరాదనిడిప్యూటీ స్పీకరు పేర్కొనగా కొంత గందరగోళము ప్రారంభమైది.

నాటకరచనాపోటీ

బహుమతుల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19

"ఐకమత్యంకోసం భారతదేశ అన్వేషణ" అన్న విషయంపై నాటకరచన పోటీని భారత ప్రభుత్వం 1962 లో ప్రకటించింది. ఈ పోటీకి మొత్తము 774 నాటకాలు వచ్చాయి. అందులో తెలుగునాటకాలు 78.

పోటీకి వచ్చిన నాటకాలన్నీ నేర్పేరుగా ముగ్గురు న్యాయమూర్తులు పరిశీలించారు. మొత్తంమీద అత్యధిక సంఖ్య మార్పులు వచ్చిన మూడు నాటకాలు, న్యాయ మూర్తులు విడివిడిగా తొలి స్థానం యిచ్చిన మూడు నాటకాలు ఏకాభిప్రాయంతో మధ్యవర్తి చే సమీక్షించబడ్డాయి.

మధ్యవర్తులు; న్యాయ మూర్తులు, ప్రభుత్వం దృష్టిలో పూర్తి బహుమతికి అర్హమైన రచనలు రాలేదు. అందువల్లభారతప్రభుత్వం వాటికిఒక్కొక్కదానికి వెయ్యేసి రూపాయల ప్రోత్సాహక బహుమానం యివ్వడానికి నిర్ణయించింది. బహుమతులు పొందిన వారి వివరాలు భాష రచయిత నాటకం పేరు దిగువ వరుసగా ఇవ్వబడినవి.

బెంగాలీ బృందావన్ చంద్ర బాగ్చీ శిక్షిక లేదు, ఆగ్లం వి. డి. త్రివేది "మై ఫారెస్టు", గుజరాతీ ప్రబోధ్ జోషీ మున్ - సో - మెలో, హిందీ కృష్ణకిషోర్ శ్రీవాస్తవ నీవన్ కి దర్పాన్, కాశ్మీరీ యస్. యల్. సాధు బీరబల్, కన్నడ కె. వి. యస్. రావు దివ్య దర్శన్, మలయాళము ఇ. అబుజార్జన్ శిక్షికలేదు, మరాఠీ మంగేష్ పాడ్కే దేవనీజాత్, ఒరియా బి. త్రిపాఠీ సత్యసంధాన్ భారత్, పంజాబీ ప్రితమ్‌సింగ్ అర్షి నాకోత్రైరి సహీ పేనా, సంస్కృతం డా॥ జి. బి. పాల్సూల్ శమసమస్సు ఓమనశమిళం యస్. పిచ్చిమణి శిక్షిక లేదు, తెలుగు యస్. వి. సుబ్బారావు ఒక్కే నిద్ర - ఎక్కో కలలు, ఉర్దూ ఫజల్ - డర్ - రహ్మాన్ "తాలుష్" శిక్షిక లేదు.

నాటకాలు, బహుమతి సొమ్ము ఆయా రచయితలకు పంపబడతాయి. అస్సామీ నాటక బహుమతి పేరుగా ప్రకటిస్తారు.

మధ్యేడ్ - ఆదిలాబాద్ మధ్యకమ్యూనికేషన్లకు అవరోధం

మరో పదిరోజులు కొనసాగే సూచన

హైద్రాబాద్, ఆగస్టు 19

కిన్‌వట్ - ఆదిలాబాద్ స్టేషన్ల మధ్య పెక్కుచోట్ల భారీ గండ్లు పడిన కారణంగా ఆగస్టు 16వ తేదీనుండి సికింద్రాబాద్ డివిజన్‌కుచెందిన మీటర్ గేజ్ సెక్షన్ ముద్దేడ్ - ఆదిలాబాద్‌ల మధ్య నేరుగా కమ్యూనికేషన్‌లకు అవరోధం ఏర్పడింది. మరో పదిరోజులకు పైగా ఈ అంతరాయం కొనసాగుతుందని సెంట్రల్ రైల్వే ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంటున్నది.

శ్రీ నెహ్రూ తర్వాత దేశనాయకత్వం

కామరాజ్ పథకం మూలఉద్దేశాన్ని గురించి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

హైద్రాబాద్, ఆగస్టు 19

ప్రధాని శ్రీ నెహ్రూ పదవి వదలివేస్తే సమర్థవంతమైన ప్రతిపక్షమేదీ లేనందున ప్రత్యామ్నాయ ప్రభుత్వ నిర్మాణావకాశం లేకపోబట్టి భవిష్యత్తులో దేశానికి సారథ్యం వహించడానికి సమష్టి కాంగ్రెసు నాయకత్వాన్ని తయారు చేయడము అత్యవసరమని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి నేడు విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

దేశ నాయకత్వానికి మళ్ళీ మన నెహ్రూ పండితుని వంటి అశేషజన ప్రియవ్యక్తి లభించడం అసాధ్యమని కూడా ఆయన ప్రస్తావించారు. కాబట్టి శ్రీ నెహ్రూ తర్వాత దేశ నాయకత్వానికి తగు స్తోమతకల కాంగ్రెసు ముఖ్యులను సిద్ధం చేయడమే కామరాజ్ పథకము ఉద్దేశమని శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

కాంగ్రెసు కార్యవర్గము ఆగస్టు 23 న సమావేశమై కామరాజ్ పథకాన్ని సమగ్రంగా పరిశీలిస్తుందనీ పథకము అమలునకు అవసరమైన వ్యక్తుల జాబితాను కూడా ప్రకటిస్తుందనీ దానిపై తుది నిర్ణయం గైకొని జైపూర్ ఎ.ఐ.సి.సి. సమావేశములో పథకం ముసాయిదా ఆమోదింపబడుతుందనీ శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

భావనగర్ కాంగ్రెసు మహాసభలో తాను కాంగ్రెసు అధ్యక్షుని హోదాలో ఉండి పదేళ్ళు అధికారంలోఉన్న కాంగ్రెసువారు వైదొలగాలని ప్రతిపాదన చేసిన విషయము శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో ముచ్చటిస్తూ జ్ఞప్తికి తెచ్చారు. అప్పట్లో ఆ సూచన కాంగ్రెసువారికి నచ్చలేదు. వారి మనస్సులన్నీ అధికారలంపటత్వం మీదనే ఉన్నాయి. నిజానికాలోచిస్తే కొంతకాలం అధికారంలో ఉన్న వ్యక్తిని ఆతని కిష్టం లేకపోయినా సరే వైదొలగింపజేసి సస్థాకృషికి పథకాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈనాడు తగు నిర్ణయాలు తీసుకొని కాంగ్రెసు సంస్థను ఓజోవంతం లేజోవంతం చేయాల్సిఉందనీ యీనాడు లాభార్థంగా కూర్చొనే వీలులేదనీ కూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెసు వారులు పదవులు పోతాయనీ కాంగ్రెసు అధికారము కోల్పోయి ప్రతిపక్షాలకు అధికారము వస్తుందనీ భీతిల్లడంలేదు. కాంగ్రెసుకు పోటీరాగల ప్రతిపక్షము లేనప్పుడు కాంగ్రెసు భవిష్యత్తులో దేశనాయకత్వం వహించడానికి అనువైన కృషికి కామరాజ్ పథకం ఉద్దేశించబడింది. కాంగ్రెసు ప్రతిపక్షస్థాయిలోకి వస్తే ప్రతిపక్ష నాయకుడుగా ఉండడానికయినా తాను సిద్ధమేనని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్షాల్లో ఏకీభావం లేదు, డా॥ రామ మనోహర్ లోహియా హిందీయే కావాలంటారు. పి.ఎస్.పి. స్వతంత్ర పార్టీ తదితరులు ఇంగ్లీషు ఉండాలంటారు. స్వతంత్రదినోత్సవవిన్యాసానికి తాను వ్యక్తిగత హోదాలో రానని రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించాలి గాని ప్రధాని కాదనీ ప్రారంభం అభ్యంతరం ప్రకటించాడుగాని మిగిలిన స్వతంత్రపార్టీవారు తా హాజరైనారు. ఇలా ఉంటున్నది ప్రతిపక్షాల ఏకీభావం అని శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించారు.

నేఫా పరాజయాల నివేదిక పరిశీలనలో

న్యూఢిల్లీ, ఆగస్టు 19

నేఫాలో గత అక్టోబరు - నవంబరు మాసాలదు చైనావారి సందర్భంగా భారత సేనల పరాజయ పరిస్థితుల్ని గురించిన విచారణనివేదిక తయారై పరిశీలనలో ఉందని నేడు రక్షణమంత్రి శ్రీ చ్యవన్ లోకసభలో వెల్లడించారు.

ఈ విషయంపై ప్రొ॥ రంగా మున్నగు పలువురు ప్రతిపక్ష నాయకులు అదనపు సమయాన్ని కోటాయించాల్సిందిగా కోరారు గాని డిప్యూటీ స్పీకరు శ్రీకృష

18వ సంయుక్త వారం
టూనీవాకర్స్:
కౌన్ అప్నా కౌన్ పరాయ
లిబర్టీ- హైదరాబాద్
ప్రకాష్- హైదరాబాద్
ఆటలు: 6-30, 9-30.
మరియు
శ్రీశాయ్ టాకీస్ శారద
బోలారం నాందేడ్
—శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

ఉదయపు ప్రత్యేక ఆటలు
20, 21, 22 తేదీలు
ఉ॥ 11-30 గం॥
వరలక్ష్మి వ్రతం
(తెలుగు)
తా॥ కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల.
కమల్
(హైదరాబాద్)

9వ వారం!

అనుబంధాలు
కళకుడు రామకృష్ణ-లీలకిష్ణ
దీపక్-హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు కృష్ణా-నల్లగొండ

20. 21, 22 తేదీలు
ప్రతి రోజు
సా॥ 2-15 కు
ప్రత్యేక మ్యాట్నీ.
వీరకంకణం
(తెలుగు) కొత్త ప్రింటు
తా: ఎన్. టి. రామారావు, జమున రేలంగి, కృష్ణకుమారి, గిరిజ, గుమ్మడి, జగ్గయ్య.
కమల్- (హైదరాబాద్)

నేటి రాత్రి నేటి రాత్రి
సరస్వతీ పిక్చర్స్:
రాణీ సంయుక్త
దర్శకత్వం:- యోగానందం.
తా॥ యు. జి. ఆర్. పద్మిని, రాగిణి, నంబియార్.
రాహత్ రీగల్
ముషీరాబాద్ ఖైరతాబాద్
ఆటలు: 6-15 మరియు 9-30 గం॥
తరువాతి మార్పు: కమల్- హైదరాబాద్.
—ఉషా ఫిల్మ్స్ విడుదల.

4వ సంయుక్త వారం:
మద్రాస్ సినీ లేబొరేటరీ వారి:
నరాంతకుడు (తెలుగు)
దర్శకత్వం: రామన్న.
తా: ఇ. వి. సరోజ, కుచలకుమారి, యమ్. ఆర్. రాధ, మహాలింగం.
కమల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30. ఆటలు: 2-30, 6-00, 9-30.
—ఎస్. ఎన్. ఎ. పి. విడుదల.

4వ సంయుక్త వారం
కౌసల్య ప్రొడక్షన్స్:
మంచి రోజులు వస్తాయి
తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి.
సాగర్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30. ఆటలు: 6-00, 9-30
2వ వారం లక్ష్మి- వరంగల్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

ఊరూరా, వాడవాడలా స్వాతంత్ర్యదినోత్సవవేడుకలు

సుయితా భవన్

హైదరాబాదు నాయీ బ్రాహ్మణ సంఘపక్షము నుండి సంఘాధ్యక్షులైన శ్రీ జానకిరాంజీచే సుయితా భవన్ ఆశోకు బజారులో ఉదయము 8-30 గంటలకు జండా వందనము గావింపబడెను. పిల్లలకు మిఠాయి పంపకము పెద్దలకు టీపార్టీ జరుపబడెను.

సివిల్ సప్లయిస్

ఉదయము ప్రభాత్ ఫేరి జరిపి పాఠశాల ఆవరణలో మరియు పంచాయతి కార్యాలయము, తపాల ఆఫీసువద్ద త్రివర్ణ పతాకాలు వందన సమర్పణ జరిపి బాలబాలికల ఆటలపోటీలుజరిపి గెలుపొందినవారికి బహుమతులు పంచి రాత్రికి సమావేశమై హరికథాకాలక్షేపము జరిపి స్వాతంత్ర్య దినోత్సవము గురించి ప్రధానోపాధ్యాయుడు ప్రజలకు తెల్పినారు.

అంబర్ పేట ఉన్నత పాఠశాల

అంబర్ పేట ఉన్నతపాఠశాలవిద్యార్థులు ఉదయము ప్రభాత్ ఫేరిజరిపారు. జాతీయ పతాకారోహణము ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వరరావుచేతనుపబడినది. స్వాతంత్ర్యదినోత్సవ ప్రాముఖ్యమును గూర్చి పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు.

ఈ సందర్భంలో ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము శ్రీ రాఘవాచారి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు జరిపినారు.

నీలకంఠ కళానికేతనము
అలియాబాద్

అలియాబాదులోని నీలకంఠ కళానికేతనము ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవము జరుపబడినది. అడ్వొకేటు గురునాథ్ ప్రసాద్ సక్సేనా పతాకావిష్కరణ జరిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి బి. దయానందరెడ్డి, కె. మురళీధర రెడ్డి, నరసయ్య రెడ్డి, బన్నీధర్ మొదలగు విద్యార్థులు తమ వ్యాసాలను చదివారు. ఆటపాటలలో నెగ్గినవారికి శ్రీ పి. యాదిరెడ్డి బహుమతులను పంచిపెట్టారు. కాలేజు మిఠాయి పంచిపెట్టిన అనంతరము కార్యదర్శి శ్రీ పి. పుల్లారెడ్డి కృతజ్ఞతాభివందనములతో ఉత్సవము ముగిసినది.

మంతూరు

ఉదయం 5-30 గంటలకు ప్రభాత్ ఫేరి విద్యార్థులు పురవీధులలో చేయబడినది. మాలిపటేలు శ్రీ యూసూఫ్ ఆధ్వర్యములో సర్పంచ్ పతాకారోహణము గావించిరి. స. ఉ. శ్రీ బురాన్ మొద్దీన్ స్వాతంత్ర్య ఉత్సవ ప్రాముఖ్యము చెప్పిరి. ప్ర.ఉ. శ్రీ బి.కృష్ణమూర్తి విద్యయొక్క విలువ దాని ఆవశ్యకత గురించి పిల్లలుంగాచెప్పారు. శ్రీ షర్ పొద్దీన్ కూడా మాట్లాడారు. పలువురు పురజనులు కూడా ఉపన్యసించినారు,

నల్లగొండ

నల్లగొండలో మహిళా సంక్షేమ శాఖ అసిస్టెంట్ ఆఫీసరు కార్యాలయమునద్ద స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగినవి. మహిళా సంక్షేమ అధికారిణి కుమారి లక్ష్మీకాంతము పతాకావిష్కరణ కావించారు. శ్రీమతి పి. రాములమ్మ అధ్యక్షతన ఒక సభ జరిగినది. జాతీయ అత్యవసర పరిస్థితిలో మహిళల పాత్రను, ఆమె వివరించారు. శిశుగృహం, బాలవిహార్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలుకొన సాగించారు. కుమారి సి. ఎన్. ప్రేమల కృతజ్ఞతలు తెల్పారు.

ఖమ్మం

ఖమ్మంలో పరేడ్ గ్రౌండ్సుకు వందలాది మంది హాజరై సభలో కలెక్టరు శ్రీ అదుల్లా సయ్యద్ మాట్లాడుతూ ప్రస్తుత దేశపరిస్థితిని వివరిస్తూ కర్తవ్యబోధచేశారు పోలీసుడిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ డి వి. నరసింహమూర్తి పరేడ్ జరిపించారు. కలెక్టరు సైనిక వందనము స్వీకరించారు. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జె. వెంకటరావు మాట్లాడుతూ దేశరక్షణకు ప్రజలు అహర్నిశలు కృషి చేయాలని ఉద్బోధించారు.

శంకరంపేట జ్యోతి లైబ్రరి

ఉదయం 9 గంటలకు జ్యోతి గ్రంథాలయ కార్యాలయంవద్ద శ్రీ వెంకటరాజేశ్వరు జ్యోతిష (పాల సరఫరా సంఘ అధ్యక్షులు) చే పతాకావిష్కరణ జరుపబడినది. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పుర ప్రముఖులు ఈ ఉత్సవములో పాల్గొనిరి. ఉదయము పది గంటలకు గాండ్లమాణిక్యము అధ్యక్షతన 1963-64 సంవత్సరమునకు కార్యవర్గం ఎన్నుకొనబడినది.

గాండ్ల మాణిక్యం (అధ్యక్షులు), విగ్రాం రామాగౌడ్ (ఉపాధ్యక్షులు), వంజరి లక్ష్మీనారాయణ (కార్యదర్శి), కోయిలకొండ నర్సింహులు (సహాయ కార్యదర్శి), బోనాల నారాయణ (కోశాధికారి), ఇంకా ముగ్గురు సభ్యులు ఎన్నికైనారు.

సంగారెడ్డి

స్వాతంత్ర్య దినోత్సవమునాడు పరేడ్ గ్రౌండులో మెదకుజిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈఉత్సవ లో అధికారులు, అనధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి విపత్కర పరిస్థితిలో ప్రజలు అంతా సమైక్యంగా దేశరక్షణకు కృషి చేయాలని కలెక్టరు ఉద్బోధించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజానీకం అంకితం కావాలని ఆయన చెప్పారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. బాగారెడ్డి మాట్లాడుతూ సమైక్యంగా ప్రజలు కృషి చేయాలని అన్నారు.

సెషన్స్ జడ్జి శ్రీ జె. ఎం. వాగ్దేవి శాసన సభ్యుడు శ్రీ పి. రాంచంద్రారెడ్డి అడ్వొకేట్ శ్రీ కె. కృష్ణమాచారి కూడా మాట్లాడారు.

యెడ్పల్లి

యెడ్పల్లిజిల్లాకు హెడ్ క్వార్టర్సులో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రేణుకాదాస్ రావు జైనాదురాక్రమణ గురించి మాట్లాడుతూ, జాతీయరక్షణ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేశారు. బి. డి. ఒ మాట్లాడుతూ గ్రామీణ వాలంటీర్ దళం, రక్షణ లేబర్ బ్యాంకుల ఉద్దేశ్యాలను వివరించారు. కవిసమ్మేళనముతో ఉత్సవాలు సమాప్తమైనాయి.

బందరు

అన్ని పాఠశాలల బాలబాలికలు జండాలతో ఊరేగుతూ పోలీసు గ్రౌండ్సు చేరినారు. కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం జాతీయ పతాకం ఎగురవేసి సైనిక వందనము స్వీకరించారు. కలెక్టరు మాట్లాడుతూ మతాభిమానాలు, కులాభిమానాలు మాని మనం అంతా భారతీయులమని గ్రహించి చైనా దురాక్రమణను ఎదిరించి ధన, బంగారు, సైన్యరూపంలో సహాయం చెయ్యాలని కోరారు.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు ప్రసంగిస్తూ, ఈనాడు దేశం చైనాదురాక్రమణవల్ల అభివృద్ధి ప్రణాళికలకు అనేక యిబ్బందులు గురిఅవుతున్నదనీ ఎంత డబ్బు వున్నా మిలటరీ, ఆయుధసామగ్రికి సరిపోదని. మనము చేతనయినంత బంగారం ప్రభుత్వానికి సహాయం చెయ్యాలన్నారు. బందరు పట్టణ పౌరసమితి తరఫున కలెక్టరుకు శ్రీ గోపాలరావు 3700 రొఖ్కము రెండు వుంగరాలు, పోగులు, దుద్దులు సమర్పించారు.

శిక్షణ పొందుతున్న బి. ఎడ్. టీచర్లకు పూర్తి జీతం ఇవ్వాలి
విద్యా మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 19

బషీర్ బాగ్, వరంగల్ లలోగల ప్రభుత్వ ట్రేనింగ్ కళాశాలల్లో 1963 64 సంవత్సర కాలంలో శిక్షణ పొందుతున్న బి. ఎడ్. ఉపాధ్యాయులకు పూర్తి జీతం చెల్లించాలని కోరుతూ శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ పోలసాని నరసింగ్ రావుకు ఒక మెమొరాండము సమర్పించారు. ఈ విషయమై పరిశీలిస్తానని విద్యా మంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

లోగడ సంవత్సరంలో బి. ఎడ్. టీచర్ అభ్యర్థులకు వారి జీతాలు చెల్లించబడినవని ఈ మెమొరాండంలో పేర్కొనబడినది. ఈవిషయమై రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కూడా లోగడ డి. పి. ఐని విద్యాశాఖ కార్యదర్శిని కలుసుకున్న విషయం పాఠకులకు విదితమే.

10 శాతం కోత

లీటం టి. ఏ. మరియు కంటిన్జెన్సీ క్రింద బడ్జెటులో 10 శాతము కోత అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వము కార్యాలయాలన్నిటికీ ఒక ఆదేశం జారీ చేసిది.

దాన్ని పురస్కరించుకునే, డి. పి ఐ. కూడా వ్యయకర్తలన్నిసూచిస్తూ ఉత్తర్వు లిచ్చారు.

పంజాబ్ ఉభయవర్గాలు
శ్రీ నెహ్రూతో ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ఇద్దరు పంజాబ్ మాజీ మంత్రులు జ్ఞానీసింగ్ రేరేవాలా, నిరంజన్ సింగ్ తాలిబ్ లు నిన్న ప్రధాని శ్రీ నెహ్రూతో విడివిడిగా చర్చలుజరిపారు. రేరేవాలా పంజాబ్ మంత్రివర్గంలోని భిన్నవర్గ తరఫు వ్యక్తి, తాలిబ్ ముఖ్యమంత్రి కైరాన్ అనుచరవర్గం వ్యక్తి.

.....



హైదరాబాద్-ఎ

బుధవారం ఆగస్టు 21

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా 7-15 విరామ సంగీతం, 7-20 ఈమాసపుపాట 7-25 వయొలిన్: నిలయవిద్వాంసులు. 7-45 సుబద్ధ సంగీత్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు: ఎస్. గోవిందాచారి బృందం, 8-30 జయలక్ష్మి సంతానం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు నక్షత్రములు ప్రసంగము వసంతరావు వెంకటరావు బృందగానం, నేటిపరిస్థితి, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళాసమాజం స్త్రీల కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ లో గిరిజనులు ప్రసంగము, పాటలు, వంటింటి ముచ్చట్లు, మాటా మంతీ, మంగళం, 1-30 రామ్ నారాయణ్; సారంగి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్: సంకటనాశన్ గణేశ్ జీ సంగము దయావంతి, గణేశ్ స్తవన్: ఎస్. ఎ. మహాదకర్, 7-30 హైదరాబాదు బి వలె, 8-00 నాటిక, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 వసంత, సరళ, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండిరిలే, హాస్యనాటిక (ఉర్దూ, 10-15 పలూస్కర్ కే స్మృతిమేం పండిట్ విష్ణుదిగంబరు వర్ధంతి ప్రత్యేక కార్యక్రమము, 10-30 అం-వా, 10-35 పలూస్కరు కే స్మృతిమేం, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలో సై)

మ॥ 12-10 జయలక్ష్మి సంతానం, 2-00 వాతావరణ సూచన, వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-20 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము చెప్పుకోతగ్గ వార్తలు, 7-30 జయలక్ష్మి సంతానం 9-15 ఇండియా - చైనాభూతము, 9-25 విరామ సంగీతం, 10-45 సంగీతామృతం: ఎస్. బాలచందరు: వీణ, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 సుగంధా రామన్, శకుంతలారామన్, 8-00 అం-వా, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 భారతదేశం-చైనా భూతరూపకం, 12-20 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమం, ఫిల్మ్ సంగీతము, జవాన్ కథ వాక్చిత్రం, ప్రస్తుత విశేషము, మన కర్తవ్యము, 1-00 మహిళా సమాజము, 1-30 ఫిల్మ్ గీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, ప్రబోధగేయం, పసుపు వర్తక సౌకర్యాలు ప్రసంగం. భారతము నుండి పురాణం పి. వి. సుబ్బారావు, ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు: మోతే వేదకుమారి పాడిన బాల గేయాలు, 7-45 రణదుందుభి సంగీత రూపకం, 8-00 నాటిక: 8-30 ఢిల్లీ నుండి రిలే. 8-40 వాద్య బృందము. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఇండియా-చైనాభూతం, 9-25 మణిమాల, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 లలిత సంగీతం: బసవరాజు అప్పారావు గేయాలు, 10-00 సుగంధా రామన్, శకుంతలారామన్ 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

కొలంబో రాజ్యాల మౌనము; ప్రత్యామ్నాయ సూచనలు లేవు
లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కొలంబో ప్రతిపాదనల్ని చైనా మొత్తముగా ఆమోదించనందున ఐక్యఅరబ్ రిపబ్లికు నుండిగాని ఇతర కొలంబో రాజ్యాల నుండిగాని ప్రత్యామ్నాయ ప్రతిపాదనలేవీ రాలేదనీ పోనీ ఇండియా- చైనాలు హాజరయ్యేట్లు మళ్ళీ కొలంబో రాజ్యాల సమావేశ ప్రతిపాదనకూడా ఏమీలేదనీ నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

ఇప్పటికికూడా భారత ప్రభుత్వ విధానంలో మార్పేమీలేదనీ కొలంబో ప్రతిపాదనల్ని చైనా మొత్తముగా ఆమోదిస్తేనే చర్చలు సాధ్యమనీ ఈలోగా దేశ రక్షణకు తగుస్తోమతను కూర్చుకుంటూనే ఉంటామనీ శ్రీ నెహ్రూ అన్నారు.

అయితే ఈ పరిస్థితులలో భారత ప్రభుత్వము ఏమి ప్రతిపాదనలు చేయబోవడం లేదా అని పలువురు సభ్యులు అనుబంధ ప్రశ్నలు వేశారు. చైనా ధోరణిపట్ల మన విచారాన్ని మనము వ్యక్తముచేసే ఉన్నామనీ, కొలంబో రాజ్యాలుకూడా విచారము వ్యక్తపరిచాయనీ కొలంబో రాజ్యాలు ఇలాచేయాలని మనమెన్నడూ సూచించడము మంచిది కాదనీ పరిస్థితిఅంతా కొలంబో రాజ్యాలకు తెలిపాము కాబట్టి ఇక ఆరాజ్యాలే అనంతర చర్యలకు పూనుకోవాలనీ శ్రీ నెహ్రూ జవాబిచ్చారు. అంతర్జాతీయ న్యాయస్థానానికి సమస్యను నివేదించడంగాని ఉభయ దేశాలూ అంగీకరించే వారి మధ్యవర్తిత్వానికి సమస్యను విడువడంగాని ప్రత్యామ్నాయంగా ఇదివరకే భారత ప్రభుత్వం సూచించి ఉన్నదని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

చైనా ధోరణి మారకున్నప్పటికీ భారత ప్రభుత్వం చర్చలు ప్రారంభించాలని కొలంబో రాజ్యాలు సూచించాయనడము అసత్యమని ఒక ప్రశ్నకు డిప్యూటీ మంత్రిణి శ్రీ మతి లక్ష్మీ మీనన్ తెలిపారు. భారతప్రభుత్వాన్ని చర్చలకు ఒప్పించేందుకు ఒత్తిడి చేయడమే చైనా నేపాల మోహరింపు ఉద్దేశమా అని శ్రీ సాధ్ పాయ్ ప్రశ్నించగా శ్రీ నెహ్రూ కావచ్చునని జవాబిచ్చారు.

రష్యా విమానాల గూఢచారి చర్యలు లేవు

లోకసభ ప్రశ్నోత్తరాల సమయములోనే మరో ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ ప్రభుత్వానికి తెలిసినంతమటుకు ఇండియా-చైనా సరిహద్దులలో రష్యా విమానాల గూఢచారి చర్యలేవీ సంభవించలేదన్నారు. చైనా వారు రమవిమానాలు భారత వాయు పరిధిని ఉల్లంఘించడము లేదంటున్నారు కనుక చైనా సేనల మోహరింపు ను గూర్చి తెలుసుకోడానికి రష్యా విమానాలేమైనా సరిహద్దులపై ఎగిరాయా? అన్న ప్రశ్నకు శ్రీ నెహ్రూ ఈ జవాబిచ్చారు.

మరి కొన్ని ప్రశ్నలకు రక్షణమంత్రి శ్రీ చ్యవన్ కూడా జవాబిస్తూ విదేశీ విమానాల్ని కూల్చివేసే అధికారము భారత వైమానికశాఖకు ఉందిగాని భారత వాయుపరిధి ఉల్లంఘనలు కేవలము కొన్ని నిమిషాలపాటే దాదాపు 40 మీల అడుగుల ఎత్తున సాగుతున్నాయన్నారు. మనకు కూడా కావలసినన్ని విమానాలు ఎల్లప్పుడూ ఆకాశములో ఇదేపనిమీద తిరుగుతుంటేతప్ప వాటిని పట్టుకోడము కష్టమన్నారు.

వైమానిక విన్యాసాల ఒప్పందం

లోకసభలోనే మరికొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ విదేశీ విమానాలు కొన్ని వారాల పాటు మనవారికి శిక్షణ గరిపే నిమిత్తము విన్యాసాల్లో పాల్గొన్నంత మాత్రాన భారత వైమానికశాఖ ప్రాతిపదిక స్థాయి ఏమాత్రం దెబ్బతిన్నట్లుకాబోదని ప్రభుత్వం ఈవరకే స్పష్టపరిచిందన్నారు.

ఇంగ్లండుచెందిన ఒప్పందం ప్రకారం అమెరికా, బ్రిటన్ల నుండి రాడారు యంత్రాలు పొంది వాటి వినియోగములో శిక్షణ పొందడమేతప్ప చైనా దాడిచేస్తే అమెరికా, బ్రిటన్ విమానాలు దాడిని ఎదుర్కోడానికి వాడే ప్రస్తావన ఏమీ లేదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఇతమాత్రాన భారత ప్రభుత్వ విధానంలో మార్పువస్తుందని గాని విదేశీస్థావరాలు కల్పించబడుతాయని గాని చేసే విమర్శల్లో పటిష్టత లేదని శ్రీ నెహ్రూ అన్నారు. రష్యా, బెల్గ్రేడ్ వేకియాలకు వెళ్ళిన భూతలింగం రాయబారవర్గం నివేదిక ప్రకారం కూడా ఆ దేశాలు భారత దేశానికి తగుసహాయం ఇవ్వనున్నట్లు అవగతమైనట్లు శ్రీ నెహ్రూ యీ సందర్భంగా పేర్కొన్నారు.

భారతదేశానికి సర్వవిధాలా సుశిక్షితులగు సమాకూరేవరకు శిక్షణకు విదేశాలపై ఆధారపడడంలో తప్పు లేదని పిలువన్నంత త్వరగా ఈ శిక్షణను సమకూర్చుకోవాలనే ఉంటుందనీ శ్రీ నెహ్రూ అన్నారు. మన వైమానిక శాఖ లోపాలను పూరించుకోడానికి అమెరికా, రష్యా, ఫ్రాన్స్, కెనడాల నుండివిమానాలు తెప్పించుకుంటున్నామన్నారు.

వచ్చేకొన్ని వారాల్లోనే సంచార రాడారు కేంద్రాలు ఏర్పాటవుతాయనీ వచ్చే యేడాదికి శాశ్వత కేంద్రాలేర్పాటైనాక వాటిని ఆ దేశాలు వాపసుకొంపోతాయనీ శ్రీ నెహ్రూ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

.....

ఎద్దుబండ్లడ్రైవర్ల సంఘానికిముఖ్యమంత్రి సంజీవరెడ్డి హామీ

హైదరాబాదు, ఆగస్టు 19

గ్రామికవర్గాల సమున్నతికి ప్రభుత్వము సహాయం చేస్తున్నదని, "హైదరాబాదు బండిడ్రైవర్ల సంఘం" (ఐ.ఎన్.టి.యు.సి.) డిమాండ్లను ఈ వారంలో తీర్చడానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీఇచ్చారు.

బండి డ్రైవర్ల సంఘం తరపున శాసన సభ్యులు శ్రీ యమ్. యస్. హోషిస్, టి. అంజయ్య, సంఘ అధ్యక్షుడు శ్రీ కె.ఎమ్. ఖాన్, శ్రీ జి. సత్యయ్యలతో కూడుకున్న ఒక ప్రతినిధి వర్గంముఖ్యమంత్రిని కలుసుకొన్నారు. చాదర్ ఘాట్, ఉస్మాన్ గంజ్, లకిడీకాపూల్ ల, గుండా ఎద్దుబండ్లు వెళ్లడానికి అనుమతించవలసిందిగా కోరారు. అంతే కాకుండా, పోలీస్ అధికారుల ప్రవర్తనట్ల ఆక్షేపణను తెలియజేశారు.

హైదరాబాదు బండిడ్రైవర్ల సంఘములో నాల్గువేలమంది బండిడ్రైవర్లు ఉన్నారు.

రాజస్థాన్ హోం మంత్రి రాజీనామా సంసిద్ధత

జైపూర్, ఆగస్టు 19

రాజస్థాన్ హోం మంత్రి శ్రీ మధురాదాస్ మాథూర్ తన రాజీనామాను ప్రధానికి నేడు పంపినట్లు తెలుస్తున్నది. ఎ. ఐ. సి. సి. తీర్మానము ప్రకారం ఆయనరాజీనామా చేశారట.

మహారాష్ట్రిమంత్రిచే నగరంలోని హౌసింగ్ కాలనీల సందర్శన

హైదరాబాద్, ఆగస్టు 19

మహారాష్ట్ర ప్రభుత్వ గృహనిర్మాణ, సివిల్ సప్లయిస్ శాఖామంత్రి శ్రీ వసంత్ రావ్ నాయక్, హౌసింగ్ బోర్డు, మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించిన కొన్ని కాలనీలను సందర్శించారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకూడా ఉండి వివిధ ప్రాంతాలను చూపించారు. హౌసింగ్ బోర్డు అధ్యక్షుడు శ్రీ యమ్. యమ్. బేగ్, హౌసింగ్ ఇంజినీరు అజీజ్ అహమ్మద్ ఆయన వెంట ఉన్నారు.

విజ్ఞాన్ పురి, అడికుమెట్ల వద్దగల మధ్యరకం ఆదాయవర్గాలు. స్వల్పాదాయ వర్గాల ఇళ్ళను, జమిస్తాన్ పూరులో సబ్సిడీపై నిర్మితమైన పారిశ్రామిక ఇళ్ళను యాదగిర్ హుసేన్ కు టవద్ద ఇటీవల ప్రభావమంత్రి పౌర ఉత్సవము చేసిన ముక్కిపేట నిర్మూలన వాటాలను, మెహదీపట్నం తదితర ప్రాంతాలలో నిర్మితమైన ఇళ్ళను మహారాష్ట్ర మంత్రి సందర్శించారు. ఈఇళ్ళకు సంబంధించిన సమస్త విషయాలు ఆయనకు తెలియ జేయబడినవి.

మహారాష్ట్రిమంత్రి రాష్ట్ర ప్రభుత్వము నిర్మించిన ఈఇళ్ళపట్ల సంతృప్తి ప్రకటించారు. (ఎ. ఎన్. ఎస్.)

భారత వస్త్రాలకు హంగెరీ, యుగోస్లావియాలలో మంచి గిరాకీ

మాస్కో, ఆగస్టు 19

హంగెరీ, యుగోస్లావియా, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లికు దేశాలకు భారతవస్త్ర పరిశ్రమ రాయబార వర్గానికి నాయకత్వము వహించిన భారత స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ డివిజనల్ మేనేజరు శ్రీ పి.డి. కోమర్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ ఆదేశాలలో భారతీయ వస్త్రాలకు మంచి గిరాకీ ఉన్నదని తెలిపారు.

హంగెరీ దేశములో భారత దేశపు అల్లిక పనికి, విలాస వస్త్రాలకు, ఉన్ని అల్లిక దుస్తులకు, కాశ్మీరు ఉన్ని చోళీలకు ఎక్కువ గిరాకీ కనిపించిందని శ్రీ కోమర్ అన్నారు. భారతదేశం నుండి వస్త్రాలను దిగుమతి చేసుకోడానికి ఎస్. టి. సి. తో ఒప్పందం నిమిత్తము హంగెరీ ప్రతినిధివర్గం భారత దేశానికి బయలుదేరి వెళ్ళుతుందనీ 1964లో హంగెరీ-ఇండియా వాణిజ్య వ్యవహారాల చర్చలకై మరో ప్రతినిధివర్గం నవంబరు నాటికి భారతదేశం వెళ్తుతుందనీ కూడా ఆయన ఇక్కడప్రస్తావించారు.

యుగోస్లావియాలోనూలు వెల్వెట్ అద్దకం దుస్తులు, పోకపూలు సూటింగులకు గిరాకీ కనిపించినట్లు శ్రీ కోమర్ అన్నారు.

విద్యుత్ సౌకర్యాల విస్తరణ

హైదరాబాద్, ఆగస్టు 19

గుంటూరు తాలూకా కొత్తేరు గ్రామములో రెండు పారిశ్రామిక సంస్థలకూ ఒక ఇంటికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తిబోర్డు చీఫ్ ఇంజనీరు ఆమోదించారు. దీని ఖర్చు అంచనా రూ. 16,693 లు.

బొంబాయి సమ్మె విరమణకు తిరిగి కేంద్రహోంమంత్రివిజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19

బొంబాయిలో సమ్మె విరమణకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో చేయూత నివ్వాలిందిగా బొంబాయి కార్మికులకు వారిని నడిపిస్తున్న రాజకీయపక్షాలకు కేంద్ర హోంమంత్రి లాల్ బహాదర్ శాస్త్రి మరోసారి విజ్ఞప్తిచేశారు.

నేడాయన రాజ్యసభలో సమ్మెపరిస్థితిని గురించి ఒక ప్రకటన చేశారు.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు, ఇతర ప్రతినిధులు నేడు ఉదయం మహారాష్ట్రముఖ్యమంత్రిని కలిసి సమ్మెపరిస్థితిని చర్చించినట్లు దీనిపై ఉన్న కార్మిక నాయకుల్ని కలిసేందుకు వారికి ప్రత్యేకాధికారి ఇవ్వబడినట్లు శ్రీ లాల్ బహాదర్ తన ప్రకటనలో తెలిపారు.

కార్మికుల డిమాండ్లను పరిశీలించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సమ్మతిస్తున్నదనికూడా శ్రీ లాల్ బహాదర్ ప్రకటించారు.

మహారాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి కేంద్రకార్మికశాఖ అధికారి నెవరికైనా పంపించే ప్రతినాదన అన్నదా అని శ్రీ ఎ.డి. మణి ప్రశ్నించగా శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి అటువంటి అవసరం లేదన్నారు.

6వ సంయుక్త వారం
శ్రీ వేంకటరామా ఫిల్మ్స్ వారి:
విష్ణుమాయ
3 రోజులు మాత్రమే
ప్యాలెస్-హైదరాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30
అలంకార్-సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30
—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి
ఉత్తర్ శ్రీ వారి
శ్రీవేంకటేశ్వరమహాత్మ్యం
(బాలాజీ)
తమిళ పిల్లయ్యర్ ...ఈస్టి

ఉద్యోగుల మార్పులు; తబాదిలాలు

హైదరాబాద్, ఆగస్టు 19

వరంగల్ డివిజను సబ్‌కలెక్టరు శ్రీ ఎన్. రాఘవ ఉద్యోగసేవలు హైదరాబాదు సింథటిక్ డ్రగ్స్, ఎడ్మినిస్ట్రేటివు ఆఫీసరుగా నియమించబడే నిమిత్తము ఇండియన్ డ్రగ్స్, ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ పరం చేయబడినవి.

సహాయ కార్యదర్శి శ్రీ కె. హెచ్. అహ్మద్‌కు 1963 ఆగస్టు 4వ తేదీ నుంచి మరో 19 రోజులపాటు సెలవు పొడిగించబడింది.

శ్రీ ఎం.ఎస్. భారతి ప్రణాళికా, పంచాయతీరాజ్ శాఖ సహాయ కార్యదర్శిగా శ్రీ కె. హెచ్. అహ్మద్ స్థానే పనిచేస్తారు.

వ్యవసాయ శాఖ

ఏలూరు ఐ.ఏ.డి.పి. అగ్రికల్చరల్ ఇంజనీరుగా రివర్టుచేయబడిన సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వి. సుబ్బరాజుకు 1963 జులై 24వ తేదీ నుంచి 30 రోజుల సెలవు మంజూరయినది.

అనకాపల్లి చరకు పరిశోధనకేంద్రములోలోగడషుగరీ కేన్ స్పెషలిస్టుగా పనిచేసిన శ్రీ, ఎం. లక్ష్మీకాంతంకు 1963 జూలై 3వ తేదీ నుంచి 70 రోజుల సెలవు మంజూరయినది.

ప్రణాళికా, పంచాయతీరాజ్ శాఖ

లోగడ పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమీషనరుగావుండి ఇప్పుడు నల్గొండ జిల్లా పరిషత్తు కార్యదర్శిగావున్న శ్రీ సి. రంగారెడ్డి అక్కడి నుంచి బదిలీ చేయబడి రెవిన్యూ బోర్డులో పంచాయతీరాజ్ స్పెషల్ ఆఫీసరుగా శ్రీ అబ్దుల్ అలీస్థానే నియమించబడినారు. శ్రీ అబ్దుల్ అలీ విజయవాడ మునిసిపాలిటీ కమీషనరుగా నియమించబడినారు.

వరుసగా మహబూబ్‌నగరం, విశాఖపట్నం, గుంటూరు జిల్లా పరిషత్తుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా వున్న శ్రీయుతులు కె. యజ్ఞనారాయణ, వి. జగన్నాథరావు, ఆర్. ప్రకాశరావు, జిల్లా పరిషత్తులో నియమించబడనున్న డివిజనల్ ఇంజనీరు (రహదార్లు) శ్రీ జి.సత్యనారాయణగారల ఉద్యోగసేవలు తిరిగి రహదార్ల పరం చేయబడినవి.

రహదార్ల శాఖకు రివర్టుచేయబడిన పై జిల్లాపరిషత్తుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, వారి స్థానాలలో నియమించబడినవారు ఆయా ఉద్యోగాలలో చేరిన అనంతరం రిలీవు చేయబడతారు.

రెవెన్యూబోర్డు

రెవెన్యూబోర్డు(ఎక్సయిజు)సహాయ కార్యదర్శి శ్రీ యమ్. మల్లిఖార్జునరావుకు 1963 జూలై 26వతేదీ నుండి 20 రోజులు సెలవు మంజూరయినది.

చిత్తూరులోని కమర్షియల్ టాక్సు ఆఫీసరు శ్రీ సి. వెంకటేశ్వరరావుకు 1963 జూలై 22వ తేదీ నుండి 20 రోజులు సెలవు మంజూరయినది.

పబ్లిక్ వర్క్సు శాఖ

పబ్లికు వర్క్సుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. వెంకటరత్నం ఉద్యోగసేవలను ఆయన రిలీవుఅయిన తేదినుండి ఒక సంవత్సరంపాటు ఆంధ్ర యూనివర్సిటీ పరం చేశారు.

పబ్లికు వర్క్సుశాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్లయిన శ్రీ జె.ఎ. ముర్రే, శ్రీ ఎమ్. సీతారామశాస్త్రి గారల ఉద్యోగసేవలను కేంద్ర జలవిద్యుత్ సంఘం డైరెక్టర్లుగా నియమించబడే నిమిత్తం మూడు సంవత్సరాల పాటు భారతప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ పరం చేయబడినాయి.

హైదరాబాదు రహదార్ల శాఖ చీఫ్ ఇంజనీరు కార్యాలయంలోని అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. సూర్యనారాయణతాత్కాలికంగా డివిజనల్ ఇంజనీరు (రహదార్లు)గా ప్రమోటు చేయబడి, జిల్లాపరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా నియమించబడే నిమిత్తం ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేయబడినారు. ఇదే కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్లుగావున్న శ్రీ ఎన్.మల్లికార్జునుడు, శ్రీ అల్తాఫ్ హుస్సేన్‌లు కూడా తాత్కాలికంగా డివిజినల్ ఇంజనీర్లు (రహదార్లు)గా ప్రమోటు చేయబడి జిల్లా పరిషత్తుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా నియమించబడే నిమిత్తం ప్రణాళికా పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేయబడినారు.

ఆహార వ్యవసాయశాఖ

వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీ పి. వి, సుబ్బారావు, మహబూబ్‌నగరు గొర్రెల పెంపకం క్షేత్రం సూపరింటెండెంట్‌గా ఆయన ఛార్జి పుచ్చుకున్న తేదీనుంచి తాత్కాలికంగా నియమించబడినారు.

ప్రస్తుతం బి.డి.ఓ.గా పనిచేస్తున్న వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీ ఎస్. సేతురామ్ ప్రమోటు చేయబడి కేసరిపల్లి ప్రాంతీయ శిక్షణా కేంద్రంలో కర్యాన్ యుటిలైజేషన్ ఆఫీసరుగా తాత్కాలికంగా నియమించబడినారు.

రెట్టింపుఉత్పత్తి, 50 శాతం ఎగుమతుల పెంపు

అధికసహాయం పొంది చేతివృత్తులను అభివృద్ధికి తేవాలని బోర్డు తలంపు

హైద్రాబాదు, ఆగస్టు 19

నాల్గో ప్రణాళికా కాలంలో దేశమందు చేతివృత్తుల ఉత్పత్తుల అమ్మకాన్ని రెట్టింపుచేయాలనీ విదేశాలకు ఎగుమతులను 50 శాతం పెంచాలనీ అఖిలభారత చేతివృత్తులబోర్డు నిన్నటితో ముగిసిన ద్విదిన సమావేశంలో ఆత్యమేర్పరచుకున్నది.

క్రమబద్ధముగా అభిరుచులకు అనువుగా చేతివృత్తులఉత్పత్తులను అభివృద్ధి పరచడానికి తగు పెట్టుబడి అవసరమనీ కాగా మూడో ప్రణాళిక మిగిలిన కాలానికైనా చేతివృత్తుల నిమిత్తం కేటాయింపును పెంచాలనీ బోర్డువారు నిన్న కేంద్రప్రభుత్వాన్ని ప్లానింగ్ కమిషన్‌ను కోరారు. ఇప్పటికే చేతివృత్తుల ఉత్పత్తుల ఎగుమతులు 21.53 కోట్లవరకూ పెరిగాయనీ ఉత్పత్తి పరిస్థితుల్ని అభివృద్ధిపరిచి క్రమబద్ధంచేసే ఎగుమతులింకా పెరుగగలవనీ బోర్డు పేర్కొన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేతివృత్తుల నిపుణులకు తగు సౌకర్యాలు కల్పించాలనీ పారిశ్రామిక క్షేత్రాల నిర్మాణంలో చేతివృత్తులకు కొన్నిప్రాంతాల్ని నిర్దేశించాలనీ అభ్యర్థించ బడింది. చేతివృత్తుల ఉత్పత్తులు పెరిగినప్పటికీ కళాకారుల ఆదాయము పెరగడంలేదనీ అందువల్ల కనీ సవేతనాల నిర్ణయానికి ఒక సంఘాన్ని వేసి కృషిజరపాలనీ చేతివృత్తుల బోర్డు సూచించింది, ఉత్పత్తిసామర్థ్యం పెరిగే అందుకు కళాకారులకు అధునాతన పరికరాలు అందజేయాలని కూడా తెలుపబడింది.

శీతాకాలంలో వేసవికాలంలో చేతివృత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేయాలనీ అందులో కళాకారులు డిజైనర్లు తయారుచేసే నూతన వస్తువులను నమూనాలనూ ప్రదర్శించాలనీ బోర్డు తలపెడుతున్నది. కళాకారులకు నమూనాకర్తలకు ఎల్లకాలాలా స్ఫూర్తిప్రదముగా ఉండేఅట్లు ఉత్తమమైన చేతివృత్తుల కళాఖండాలతో మ్యూజియం ఏర్పాటు కావాలని కూడా సూచించబడింది.

ప్రాంతీయ ప్రావిడెంటు ఫండు కమీషనర్ల సమావేశం

స్థితిగతులను మెరుగుపరచడానికి సూచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ప్రావిడెంటు ఫండు తాలూకుక్లెయిముల సత్వర పరిష్కారం వార్షిక లెక్కల జాబితాల జారీ, కార్యాలయాలకు వసతి సేకరణలకు సంబంధించిన అనేక ఆచరణ యోగ్యమైన సూచనలను నిన్న యిక్కడ జరిగిన ప్రాంతీయ ప్రావిడెంటు ఫండు కమీషనర్ల సమావేశం పరిశీలించింది. కేంద్ర ప్రావిడెంటు ఫండు కమీషనరు డా॥ బి. కె. భట్టాచార్య యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బకాయిల వసూలు విషయములో సకాలంలో చెల్లించకపోవడం అలవాటైన వారిపై కఠినచర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రస్తుత ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు చట్టాన్ని సవరించాలని ఈ సమావేశం సిఫార్సుచేసింది. ఈ వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రాంతీయ కమీషనర్ల సహకారము ఎక్కువగా వుండాలని కేంద్రకమీషను చెప్పారు.

కేంద్ర కార్మిక, ఉద్యోగ సాధక, ప్లానింగు శాఖల ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ మాట్లాడుతూ ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలంటే క్లెయిములను సత్వరం పరిష్కరించాలనీ, వార్షిక లెక్కల జాబితాలను పంపాలనీ సూచించారు. కొన్ని ప్రాంతాలలో కార్యాలయ వసతి కొరతగా వుందనీ యీ నిధికి చెల్లించవలసిన మొత్తాల బకాయి ఎక్కువగావుందనీ, ప్రాంతీయ కమీషనర్లు ఈ సమస్యలను పరిష్కరించాలనీ చెప్పారు.

చక్కెర రవాణాపై నిషేధం

ఒక రాష్ట్రం నుంచి రోరాష్ట్రానికి

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన చక్కెర, వనస్పతి డైరెక్టరేటు చీఫ్ డైరెక్టరు వద్దనుంచి లేదా రాష్ట్ర ప్రభుత్వంనుంచి లేదా ఆ రాష్ట్ర ప్రభుత్వం అధికారం ఇచ్చిన ఆఫీసరు వద్దనుంచి అనుమతి మంజూరైన సందర్భంలో తప్ప ఇతర సందర్భాలలో 90 శాతానికి పైగా సుక్రోజ్‌గల అన్ని రకాల చక్కెర ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి రవాణా కారాదని నేడు జారీఅయిన ఒక ప్రకటనలో భారత ప్రభుత్వం నిషేధించిందనీ, ఈ నిషేధం ఖండసారీ చక్కెర, పలుకు చక్కెర మొదలైన అన్నిరకాల చక్కెరకూ వర్తిస్తుందనీ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

డిపార్టుమెంటల్ పరీక్షలు

హైద్రాబాద్, ఆగస్టు 19

స్పెషల్ డిపార్టుమెంటల్ టెస్టులకు సంబంధించిన తరువాతి పరీక్షలను పబ్లిక్ సర్వీసు కమిషను 1963 డిశంబరులో జరుపుతుంది. స్పెషల్ టెస్టులకు సంబంధించిన దరఖాస్తులు పబ్లిక్ సర్వీసు కమిషను కార్యాలయానికి 1963 సెప్టెంబరు 30వ తేదీనాటికి చేరాలి. డిపార్టుమెంటల్ టెస్టులకు సంబంధించిన దరఖాస్తులు ఆయా శాఖాధిపతుల కార్యాలయాలకు 1963 సెప్టెంబరు 28 వ తేదీనాటికి చేరాలి.

దరఖాస్తు ఫారాలను హైదరాబాద్-1, జాంబాగ్ "మహాభూపాల్ మంజిల్"లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను కార్యదర్శి నుంచి 1963 సెప్టెంబరు మొదటి వదితరువాతనుంచి లభ్యతపూర్వకంగా కొంపొందవచ్చును. అయితే విటిని పొందగోరేవారు స్వంత చిరునామాగల కవరుపై 16 న. పై. తపాలా బిళ్ళలు అంటించి పంపవలసి వుంటుంది.

అభ్యర్థులు తమ చిరునామాగల దీర్ఘచతురస్రాకారపు కవరు పైభాగములో తాము హాజరుకాదలచిన పరీక్ష పేరును వ్రాయాలి. అంతేగాక కమిషనుకు పోస్టుచేసే కవరుపై కూడా ఆ పరీక్ష పేరును పేర్కొనాలి. స్వంత చిరునామాగల కవరు పంపనివారికి దరఖాస్తు ఫారాలను పంపించరు. పూర్తి వివరాలకొరకు 1963 ఆగస్టు 22వ తేదీ ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రకటించబడిన ప్రకటననుచూడవచ్చు.

ఐచ్ఛికంగా రక్తదానం

ఉధృతంగా జరిగేందుకు

జాతీయ ఐక్యతాదినోత్సవం నాడు కొత్త పథకాలు అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కేంద్ర పౌర మండలి ఆధ్వర్యం కింద ఆగస్టు 20వ తేదిన జరుపబడే జాతీయ ఐక్యతా దినోత్సవంనాడు, శాంతికాలంలోగానీ, లేదా యుద్ధకాలంలోను వినియోగపడేందుకు రక్తపు బ్యాంకులను అభివృద్ధి పరచవలసినఅవశ్యకతపునరుద్ఘాటించబడగలదు. రక్తపు బ్యాంకుదినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరపటానికిఅమండలి తాలూకు వైద్య సంఘం ఒక కార్యక్రమాన్ని తయారు చేసింది- ఐచ్ఛికంగా రక్తదానానికి ఆరోజున కొత్త పథకాలు ఆరంభించబడుతాయి. ఐచ్ఛికంగా రక్తదానంచేసే ఆ దాతల పేర్లను నమోదు చేయటానికి వాలంటీర్లను చేర్చుకుంటారు. రక్తదానం చేసే ఈ దాతలను వివిధ బృందాల కింద యేర్పాటు చేస్తారు. రక్తపు బ్యాంకులను అరభించటానికి ఈ సంఘం డబ్బును పోగుచేస్తుంది. ఆ రోజున తమ పేరును నమోదు చేసుకునే వారిని వెంటనే పరీక్షించి, వేర్వేరు వర్గాల కిందకు వర్గీకరించటానికి వివిధ ప్రాంతాలలో పరీక్షా కేంద్రాలు యేర్పాటు చేయబడుతాయి.

జనపనార పరిశ్రమ వేతన నిర్ణాయక బోర్డు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

జనపనార పరిశ్రమ వేతన నిర్ణాయకబోర్డు నివేదికా రచనను త్వరలో పూర్తిచేయగలదని కార్మిక ఉపమంత్రి ఆర్. కె. మాలవియ నేడు లోకసభలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల 2వ వేజ్‌బోర్డు నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయని కార్మిక ప్లానింగ్ శాఖల ఉపమంత్రి సి. ఆర్. పట్టాభిరామన్ తెలిపారు.

ఎగుమతుల పెంపుదలకు సర్వతోముఖ కృషి

భారతదేశం తన అభివృద్ధి ప్రణాళికలు అమలు జరపడానికి పారిశ్రామిక, రక్షణశక్తులను పెంపొందించుకోడానికి భారీ సరుకులను హెచ్చు మొత్తాలలో విదేశాల నుంచి దిగుమతి చేసుకొంటున్నది, అల్లాఅని దేశ ఆర్థిక సుస్థిరతకు భంగం కలుగుతుందికాబట్టి మన విదేశ మారక ద్రవ్య నిలవలను అతిగా వినియోగించుకోడానికివీల్లేదు. అందువల్ల దిగుమతులకయే వ్యయాన్ని ఎగుమతుల పెంపుదలరీత్యా భర్తీచేసుకోవల్సివుంది.

తృతీయ ప్రణాళికాకాలంలో ఎగుమతుల ఆదాయపు లక్ష్యం 3700 లేక 3800కోట్లరూపాయలుగా నిర్ణయించబడింది. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఎగుమతులరీత్యావచ్చిన సిసలుమొత్తం రూ3063కోట్లు. నాల్గవ ప్రణాళిక ఆఖరుకు ఎగుమతుల విలువ సాలుకు రూ 1300 నుంచి 1400 కోట్లవరకూ పెరగవలస్సివుంది.

ఈ మహత్తర బాధ్యతను నిర్వహించడానికి జాతీయావత్తూ సుసంఘటితమైన కృషి జరగాలి. ఎగుమతులు పెంపొందితేతప్ప వీలైనంత మిగులు సరుకులను ఎగుమతి చేయడానికి అవకాశం వుండదు. అంటే స్వల్ప కాలంలోనే దేశంలో సరుకుల వినియోగం తగ్గించుకోవాలి. ఎదుటల్లనంటే ఉత్పత్తులు హఠాత్తుగా పెరుగజాలవు గనక. విదేశ మార్కెట్లలో భారత దేశ సరుకుల గిరాకీ పెరగడానికి చర్యలు తీసుకోడం అవసరం.

ఎగుమతుల అభివృద్ధి కృషి

ఎగుమతుల అభివృద్ధికి భారత ప్రభుత్వం నిర్దిష్ట విధానం రూపొందించడం తొలిచర్య. ఎగుమతులను పెంపొందించడానికి తడవతడవకూఅనేక చర్యలు తీసుకుని, ఎగుమతుల పెంపుదల పథకాలను సరుకుల వారీగా, ప్రాంతాల వారీగా రూపొందించిఅమలు జరిపారు,

అట్టి పథకాలను రూపొందించడానికీ, ప్రాధాన్యక్రమంలో అమలుజర్పడానికీ, అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఒక విస్తృతమైన యంత్రాంగం నెలకొల్పబడింది. కొన్ని ప్రత్యేక సరుకుల ఎగుమతి సమస్యలను ఆయా సరుకుల వ్యవహారాలుచూచే అధికారులు పరిష్కరించగా, ప్రదర్శనల నిర్వహణకు, వాణిజ్య ప్రజారానికీ, ఉత్పత్తి, రవాణా, ప్రోత్సాహక చర్యలు, నాణ్యం కంట్రోళ్ళకు వేర్వేరుగాఆర్గురుడైరెక్టర్లున్నారు.వీరుగాక విదేశ వాణిజ్య వ్యవహారాలను చూచేందుకు ఐదుగురు డైరెక్టర్లున్నారు. లాటిన్ అమెరికాఅమెరికాపశ్చిమయూరప్ బిటను, తూర్పు ఐరోపా దేశాలు.

పశ్చిమాసియా, ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాలకు భారత దేశ ఎగుమతుల వ్యవహారాలను వారు చూస్తున్నారు.

వర్తక వ్యవహారాల సంస్థ

భారత ప్రభుత్వ 1962 మేనెలలో వర్తక వ్యవహారాల సంస్థను నెలకొల్పింది. అంతర్జాతీయ వాణిజ్య మంత్రి ఆసంస్థకు అధ్యక్షులు. ప్రముఖ అర్థిక శాస్త్ర వేత్తలు, ప్రముఖ వాణిజ్య నాయకులు, ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖల సీనియరు ఉద్యోగులూ, సభ్యులు, స్వదేశ విదేశ వాణిజ్యాలు సక్రమ పద్ధతులలో సత్వరంగా పెంపొందించే విషయంలో ఆ సంస్థ ప్రభుత్వానికి సలహా యిస్తుంది. ఆ సంస్థ సిఫార్సులపై ఎగుమతుల పెంపుదలకు సంబంధించిన నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడానికి వేర్వేరు సంఘాలు నెలకొల్ప బడ్డాయి. ఆ సంస్థ యిప్పటికి 8సార్లు సమావేశమై ఎగుమతుల పెంపుదలకు గల అడ్డంకులపై దృష్టిని కేంద్రీకరించి వాటి నివారణకు చర్యలను సూచించింది. నాణ్యమైన సరుకుల ఉత్పత్తి సమస్యకూడా ఆ సంస్థ పరిశీలనలో వుంది.

వివిధ ప్రాంతాలలోని ఎగుమతి వ్యాపారులకు రక్షణ సహాయంనిమితం బొంబాయి, కలకత్తా, మద్రాసు, కొచ్చిన్‌లలో ఎగుమతుల పెంపుదల ఆధికారులు నియమించబడ్డారు. పైనాలుగు చోట్ల ప్రముఖ వ్యాపారులను ఆయా ప్రాంతాలలోని ఎగుమతివ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ప్రభుత్వానికి సలహా యివ్వడానికి ఎగుమతుల పెంపుదల గౌరవోద్యోగులుగా నియమించారు. వీటికితోడురాష్ట్ర ప్రభుత్వాలు తమతమ రాష్ట్రాలలో పుత్పత్తిఅయ్యే సరుకుల ఎగుమతులను అభివృద్ధి చేయడానికిగాను రాష్ట్ర ఎగుమతుల పెంపుదల సంఘాలు ఏర్పాటు చేశాయి.

ఎగుమతుల పెంపుదల మండళ్లు

ఎగుమతుల అభివృద్ధి కృషిలోఉత్పత్తిదార్లు, ఎగుమతి వ్యాపారులు విశేషంగా సహకరించడానికి ప్రత్యేక సరుకులకు ప్రత్యేక ఎగుమతుల మండళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ క్రింది సరుకులకు అట్టి ప్రత్యేక మండళ్లు వున్నాయి. జీడి గింజలు, రసాయనికాలు, వాటి అనుబంధ ఉత్పత్తులు, నూలు వస్త్రాలు, ఇంజినీరింగ్ సరుకులు ఆహార ఉత్పత్తులు, తోలు, సముద్ర ఉత్పత్తులు, అభ్రకం, ప్లాస్టిక్ సరుకులు: లినోలియం, లక్క, పట్టు, రేయాన్, సుగంధ ద్రవ్యాలు, క్రీడా పరికరాలు, పొగాకు ఈమండళ్ళు తమ ప్రాంతంలో వుత్పత్తి అయ్యేసరుకుల ఎగుమతులకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, తమ ప్రత్యక్షానుభవం వుపయోగించి, ఈసరుకుల ఎగుమతులను పెంపొందించడానికి అవసరచర్యలను గురించి ప్రభుత్వానికి సలహా యిస్తాయి. మార్కెటింగు సౌకర్యాల గురించీ, విదేశాల్లో మన సరుకులకు గల గిరాకీ గురించీ, యెగుమతి సౌకర్యాలు గురించీ, ఎగుమతి నిబంధనల గురించీ ఉత్పత్తిదార్లకూ, యెగుమతి వ్యాపారులకూ ఈ మండళ్ళు సలహాయిస్తాయి. విదేశ మార్కెట్ల పోకడలను సర్వేచేయడము విదేశాలకు వర్తక ప్రతినిధి వర్గాలను పంపడం, వస్తుప్రదర్శనలు యేర్పాటు చేయడం, అంతర్జాతీయప్రదర్శనలలో పాల్గొని భారతీయ సరుకుల విక్రయానికి ప్రచార పరిశ్రమలకు నిర్వహించడం మొదలైనవిధులనునిర్వహిస్తాయి.

సలహా సంఘాలు

ఎగుమతి సామర్థ్యం హెచ్చుగా గల కొన్ని ప్రత్యేక సరుకులకు ఎగుమతుల పెంపుదల సలహాసంఘాలను ప్రభుత్వం యిటీవల నెలకొల్పింది. ఈ క్రింది సరుకులకు అట్టి సంఘాలు యేర్పాటు చేయబడ్డాయి. చేనేత వస్త్రాలు, వజ్రాలు, ముత్యాలు, అభరణాలు, చేతితయారీ వస్తువులు, ఉన్ని ఉత్పత్తులు దక్షిణ ప్రాంతంలోని ఇంజినీరింగు, రసాయనికాలు, ప్లాస్టికు సరుకులు మొదలయిన సరుకుల ఎగుమతిని అభివృద్ధి చేయడానికి మద్రాసులో ఎగుమతుల పెంపుదల సలహా సంఘం నెలకొల్పారు. పైసరుకుల ఉత్పత్తిదార్లలో ప్రముఖులయిన వారిని ఆ సంఘంలో సభ్యులుగా నియమించారు.

మురికిపేటల నిర్మూలన పథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

లోకసభలో శ్రీ వారియర్, మరో ముగ్గురు సభ్యులు అడిగిన వొక ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వ నిర్మాణాలు, గృహ నిర్మాణం, పునరావాస కల్పన శాఖమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా లిఖితంగా సమాధానం ఇస్తూ తృతీయ ప్రణాళికలో మొదటి రెండు సంవత్సరాల్లో మురికిపేటల నిర్మూలన పథకం అమలు సంతృప్తికరంగా ఉన్నదనీ, ఇందు నిమిత్తం రూ॥ 9.73 కోట్లు కేటాయించగా అందులో రూ॥ 9.39 కోట్లు ఖర్చుపెట్టడం జరిగిందనీ, యీ రెండు సంవత్సరాలలోనూ 29,257 వసతియూనిట్ల నిర్మాణానికి మంజూరు లభించిందనీ తెలియచేశారు.

సవరించిన పర్యటన కార్యక్రమము ప్రకారం ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి ఆగస్టు 22 వ తేదీనరాత్రి 8-05 గంటలకు విమానములో ఢిల్లీకి బయలుదేరుతారు. ఆగస్టు 24వ తేదీన ఉదయం 9-25 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

రాష్ట్రాలలో ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధి

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ఇటీవల వివిధ రాష్ట్రాలలో పర్యటించిన ప్రణాళిక రచన సంఘం తాలూకుపరిశీలన బృందాలు, రాష్ట్రాలలో సృష్టించబడిన ఇరిగేషన్ సౌకర్యాలను త్వరగా అభివృద్ధి పరచటానికి తత్సంబంధమైన శాఖలమధ్య సన్నిహిత సహకారం వుండవలసిన అవసరముందని తెలిపాయని కేంద్ర విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖ మంత్రి డా॥ కె.ఎల్. రావ్ లోకసభలో తెలిపారు.

రాష్ట్రస్థాయిలోను ప్రాజెక్టుస్థాయిలోను, స్థానికంగాను సూచించబడే ఆఫీసరుకు వివిధ సంస్థలమధ్య సమర్థతతో సహకారాన్ని సాధించే బాధ్యత, యివ్వబడినప్పుడు రాష్ట్రస్థాయిలోను, జిల్లాస్థాయిలోను మొదలైన స్థాయిలలో యేర్పాటు చేయబడే ఇరిగేషన్ అభివృద్ధి సంఘాలు అధికంగా ప్రయోజనకారి అవుతాయని ఆ బృందాలు భావించాయనిగూడా ఆయనచెప్పారు.

పంట కాలువల నిర్మాణానికి అవసరమైన చట్టాలు చాలా రాష్ట్రాలలో చేయబడినప్పటికి, పంట కాలువలకు భూమిసేకరణ సమస్య అందుకు తగిన నిధులను యేర్పాటు చేయటమన్న వానిని కొన్ని రాష్ట్రాలలో యింకా పరిష్కరించవలసి వున్నదని మంత్రి అన్నారు. అందుమూలంగా పంట కాలువల నిర్మాణం ఆగకుండా చూడడం అందుకు సంబంధించిన పరిపాలనా సంబంధమైనట్టి ఆర్థిక సంబంధమైనట్టి యేర్పాట్లను త్వరగా చేయటం యీ బాధ్యత రాష్ట్రాలదైవుంది. పరిశీలక బృందాల నివేదికలు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడినాయి.

శ్రీ హేమ్‌రాజ్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ మంత్రి ఈ సమాచారాన్ని తెలిపారు.

"విశ్వనాథ సాహితి"ని గురించి ఓరియంటల్ కాలేజి (నల్లకుంట) ఆవరణలో 20 వ తేదీసాయంకాలం గం॥ 6 లకు ఆచార్య శ్రీఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షతన శ్రీమాన్ చెలమచర్ల రంగాచార్యులు శ్రీ దివాకర్ల వేంకటావధాని ప్రసంగిస్తారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ కూడా ఈ సమావేశంలో ఉపన్యసించ గలరు.

భారత ప్రభుత్వ ముద్రణాలయాలు

ముద్రణశక్తి 40 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 19

భారత ప్రభుత్వ ముద్రణాలయాల ముద్రణ శక్తిని తృతీయ ప్రణాళికా కాలం పూర్తయ్యేలోగా 40 శాతానికిపైగా అంటే ప్రస్తుతం 9 లక్షల పుటలనుంచి 12.61 లక్షల పుటలకు పెంపొందించాలని తలపెట్టబడింది. ఈ మూడేళ్ళలోనూ ఫారముల ముద్రణ శక్తినికూడా దాదాపు 8వేలటన్నులు పెంచాలని తలపెట్టారు.

కేంద్ర నిర్మాణ, గృహ నిర్మాణ, పునరావాస కల్పన మంత్రిత్వ శాఖ ప్రారంభించిన విస్తరణ కార్యక్రమం క్రింద రూ. 6.38 కోట్లు ఖర్చయ్యే అయిదు కొత్త పథకాలు అమలు జర్గుతున్నాయి.

పార్లమెంటు పత్రాలను ముద్రించేందుకుగాను ఢిల్లీలో ప్రత్యేకంగా ఒక ముద్రణాలయాన్ని నెలకొల్పుతున్నారు. తత్ఫలితంగా, యేరోజు పార్లమెంటు చర్చలను ఆరోజేముద్రించడానికి వీలు కలుగుతుంది.

కోయంబత్తూరు (మద్రాసు రాష్ట్రం)కోరాపుట్టి(కేరళ), న్యూఢిల్లీలలో కొత్తగా ముద్రణాలయాలను నెలకొల్పుతున్నారు.

కోయంబత్తూరులోని ముద్రణాలయం పుస్తకాలనూ, పోస్టర్లనూ, తదితర దృశ్య ప్రచార పత్రాలనూ ముద్రిస్తుంది. ఈ సంవత్సరం ఆఖరులోగా అది పని ప్రారంభిస్తుంది.

కోరాపుట్టిలో క్రొత్తముద్రణాలయం నిర్మాణానికి ప్రాథమిక సన్నాహాలు పూర్తయ్యాయి. 1965 మే నెలాఖరునాటికి దీని నిర్మాణం పూర్తౌతుంది. ఇందుకు గాను మొత్తము రూ. 104 లక్షలు కేటాయించారు.

న్యూఢిల్లీలో కొత్త ముద్రణాలయం నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. 1966 మార్చి నెలాఖరునాటికి దీని నిర్మాణం పూర్తౌతుంది. యిందుకు రూ. 171 లక్షలు కేటాయించబడింది.

రాకపోకలు

ప్రణాళికా, పంచాయతీరాజ్ శాఖా మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి 1963 ఆగస్టు 22 వ తేదీన వికారాబాదుకూ 28 వ తేదీన తాండూరుకూ స్థానిక కార్యక్రమాలకు హాజరయ్యేనిమిత్తం వెళ్తారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఆగస్టు 26 వ తేదీన కారులో కర్నూలుకు వెళ్ళి మర్నాడు ఉదయం 11 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

ధర్మదాయ శాఖా మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి ఆగస్టు 24 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు కారులో సూర్యాపేటకుబయలు దేరుతారు. అక్కడ మహిళాశిబిరానికి ప్రారంభోత్సవం జరిపి, స్థానికదేవాలయాలను సందర్శించి అదేరోజు రాత్రి రాజధానికి చేరుకుంటారు.

శ్రీమతి సదాలక్ష్మి తిరిగి ఆగస్టు 27 వ తేదీన వటమటలో మహిళా సంఘం గ్రంథాలయ భవనానికి ప్రారంభోత్సవం చేసేనిమిత్తం విజయవాడకు బయలుదేరుతారు. అక్కడి ఆమె దేవాలయాలనుకూడా సందర్శిస్తారు. తరువాత జువ్వలపాలెంకు వెళ్ళి ఆగస్టు 29 వ తేదీన ఉదయం 10 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7 నయాపైసలు	
ఆదివారం సంచిక	10 ,,	

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

23-8-63 (శుక్రవారం) ఉ॥ 11-30 కు గొప్ప విడుదల

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వారి :

బందిపోటు

నిర్మాత : సుందర్‌లాల్ నహాత మరియు డూండి.

సంగీతం: ఘంటసాల.

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, రాజనాల, నాగయ్య, వంగర, ఇ. వి. సరోజ, గిరిజ, మీనాకుమారి, బిక్కిలినేని.

ప్రభాత్ హైద